జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## వరంగల్

హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం

గురువారం 20,ఫిబ్రవరి, 2025 www.prajajyothinews.com పేజీలు : 12



## స్మార్ట్ సిటీ నిధులను సద్వినియోగం చేసుకోండి

- కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అఫైర్స్ జాయింట్ సెక్రటరీ రూపా మిశ్రా
- ఢిల్లీ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహణ
- నగరం నుండి పాల్గొన్న కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే

4








## 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'పై

# గందరగోళం



- లబ్ది దారుల ఎంపికలో అధికారులకు ఇబ్బందులు
- నాయకుల ఒత్తిడితో అధికారులకు తిప్పలు
- ఉపాధి పని దినాలు పూర్తి చేయని వారిని ఎంపిక చేసారంటు ఆరోపణలు
- ఉమ్మడి జిల్లాలోని పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది
- కుటుంబంతో ఏ ఒక్కరికి భూమి ఉన్ననూ పేరు తొలగించాలని డిమాండ్
- గ్రీవెన్స్ కు చేరుతున్న గ్రామాల్లోని పంచాయితీలు..

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** గ్రామాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధి దారుల ఎంపికపై గందరగోళం నెలకొంది.. లబ్ధిదారుల ఎంపిక అధికారులకు ఇబ్బందిగా మారింది.. 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనులు చేసిన నిరుపేదలు ఆత్మీయ భరోసా కు అర్హులుగా ప్రకటించి ప్రతి సంవత్సరం 12 వేలు అందించను న్నారు.. నాయకుల నుండి కొంత ఒత్తిడి రావడంతో అధికారులు లబ్ధిదారుల ఎంపికలో అవక తవకలకు పాల్పడుతున్నారని చాలా గ్రామాల్లో అధికారులపై ఆరోపణలు వస్తున్నాయి.



వివరాలు 2లో..

## పీఎంశ్రీ పాఠశాలల్లో స్వీయ రక్షణ శిక్షణ కార్యక్రమాలు

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

4



## విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్

- 24/7 వినియోగదారులకు అందుబాటులో.. 1912 నంబర్‌కు విస్తృతంగా ప్రచారం..
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీ నంబర్ ను సంప్రదించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్, 24/7 వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని తెలిపారు

వివరాలు 2లో..

# స్మార్ట్ సిటీ నిధులను సద్వినియోగం చేసుకోండి

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** స్మార్ట్ సిటీ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వ మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ ఎఫైర్స్ జాయింట్ సెక్రెటరీ రూపా మిశ్రా అన్నారు. దేశవ్యాప్తంగా స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా ఎంపికైన నగరాల మేనేజింగ్ డైరెక్టర్లు/కమిషనర్లు అధికారులతో జాయింట్ సెక్రటరీ బుధవారం దృశ్య మాధ్యమం ద్వారా స్మార్ట్ సిటీ పథకం క్రింద నిధుల కేటాయింపు, వినియోగంపై ఢిల్లీ నుండి సమీక్షించారు. ఇట్టి కార్యక్రమంలో వరంగల్ నగరం నుండి కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే పాల్గొని స్మార్ట్ సిటీ పథకంలో భాగంగా కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా జాయింట్ సెక్రెటరీ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా వివిధ అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుతంత్వం మంజూరు చేసిన నిధులను మార్చి 2025 నాటికి పూర్తిగా వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, స్మార్ట్ సిటీ పిఏంసి భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీఎంశ్రీ పాఠశాలల్లో స్వీయ రక్షణ శిక్షణ కార్యక్రమాలు



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో విద్యార్థిను లకు స్వీయ రక్షణకు సంబంధించి కరాటే, తదితర మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు హనుమ కొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. మండలం లోని వంగర డాక్టర్ పీవీ రంగారావు తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో హాస్టల్ నిద్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి బస చేయగా బుధవారం ఉదయం ఐదు గంటల నుండి మొదలైన విద్యార్థినుల దైనందిన కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినులు ఉదయం వేళ వ్యాయామం, యోగా చేయగా కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినులతో కలిసి కలెక్టర్ డైనింగ్ హాలులో అల్పాహారాన్ని తీసుకున్నారు. విద్యార్థినులతో కలిసి అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వారిని ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల వాతావరణం చాలా బాగుందని పేర్కొన్నారు. పాఠశాలలో కళాశాలలో చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి పాఠశాలకు, కళాశాలకు అదేవిధంగా జిల్లాకు మంచి పేరుని తీసుకురావాలని ఆకాంక్షించారు. చదువుల్లోనూ, క్రీడల్లోనూ రాణించి మంచి పేరును తీసుకువస్తారని నమ్మకం ఉందన్నారు. పాఠశాలకు కావలసిన అన్ని మౌలిక వసతులను సమకూర్చుతున్నట్లు తెలిపారు. స్కూల్, క్లాస్ లీడర్ విద్యార్థినులు బ్యాడ్జీలను ధరించి హుందాగా వ్యవహరిస్తూ తమ బాధ్యతలను నిర్వర్తించాలన్నారు. విద్యార్థినులందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. పదో తరగతి విద్యార్థినులకు పరీక్ష ప్యాడ్లు, నోట్ బుక్స్ కలెక్టర్ అందజేశారు. అనంతరం మీడియాతో కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ గురుకుల పాఠశాల కళాశాలలో 95 శాతం వరకు వివిధ అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన పనులు పూర్తయినట్లు పేర్కొన్నారు. పది రోజుల్లో మిగతా పనులను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. బుధవారం ఉదయం కూడా పాఠశాలలో వసతుల పై విద్యార్థినులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. విద్యార్థినులు అడిగిన విధంగా త్వరలోనే పాఠశాలకు మిషన్ భగీరథ నీటిని అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థినులకు పీఎం శ్రీ పథకంలో భాగంగా స్వీయ రక్షణ కార్యక్రమాలలో తర్ఫీదునిస్తున్నట్లు తెలిపారు. పీఎం శ్రీ పథకం కింద నిర్వహిస్తున్న స్వీయ రక్షణ కార్యక్రమంలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. స్వీయ రక్షణ కార్యక్రమంలో పాల్గొంటుండడం ద్వారా విద్యార్థినులలో మనోధైర్యం పెంపొందడంతోపాటు వ్యక్తిత్వ వికాసం కలుగుతుందన్నారు. మెనూ ప్రకారం డైట్ ను అందిస్తున్నారా లేదా అని పరిశీలించినట్లు తెలిపారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి వారితో మాట్లాడి అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. హాస్టల్లో అల్పాహారం, భోజనం, సౌకర్యాలు బాగున్నాయని చెప్పారు. హాస్టల్ లో ఎలాంటి ఇబ్బందులు లేవన్నారు. కాస్మోటిక్ చార్జీలను అందిస్తున్నారా లేదా అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ గురుకుల పాఠశాల పీఎం శ్రీ పథకం కింద ఉండడంతో గ్రంథాలయాన్ని ఏర్పాటు పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గురుకుల పాఠశాలలో ఉదయం, సాయంత్రం పూటల్లో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ కళాశాల విద్యార్థినిలకు జేఈఈ, నీట్ తదితర పోటీ పరీక్షల నిర్వహించి మంచి మార్కులు సాధించేలా కృషి చేయాలని ప్రిన్సిపల్, అధ్యాపకులకు సూచించారు. క్రీడలలో రాణించే విధంగా అనేక క్రీడా పరికరాలు ఉన్నాయని, అదేవిధంగా కిచెన్ గార్డెన్ బాగుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సునీత రాణి, ప్రిన్సిపల్ అఫ్రీన్ సుల్తానా, అధ్యాపకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'పై గందరగోళం..

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**

గ్రామాల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధి దారుల ఎంపికపై గందరగోళం నెలకొంది.. లబ్ధిదారుల ఎంపిక అధికారులకు ఇబ్బందిగా మారింది.. 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనులు చేసిన నిరుపేదలు ఆత్మీయ భరోసా కు అర్హులుగా ప్రకటించి ప్రతి సంవత్సరం 12 వేలు అందించనున్నారు.. నాయకుల నుండి కొంత ఒత్తిడి రావడంతో అధికారులు లబ్ధిదారుల ఎంపికలో అవక తవకలకు పాల్పడుతున్నారని చాలా గ్రామాల్లో అధికారులపై ఆరోపణలు వస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలు కాకుండా, గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ఉన్నతాధికారులు పంపించిన జాబితా లో 20 రోజుల పని దినాలు పూర్తి చేసుకున్న కూలీలను ఎంపిక చేశారు. కొన్ని గ్రామాల్లో పనులు చేయక పోయినా , భూమి కల్గి ఉన్నా, భర్త పేరుతో జాబ్ కార్డు ఉండి భార్య పని చేసినా, భర్త ను ఎంపిక చేశారు.. అంటూ అధికారులపై పలు ఆరోపణలు వస్తున్నాయి. అంతేకాకుండా ఉపాధి హామీ పని చేసినప్పటికీ అట్టి కుటుంబానికి ఎలాంటి వ్యవసాయ భూమి ఉండకూడదు. భూమిలేని వారు అర్హత కలిగి ఉంటారని ప్రభుత్వం ప్రకటించింది. కుటుంబంలో కొడుకు పేరు మీద గాని, భర్త పేరు మీద గాని భూమి ఉన్నప్పటికీ.. అదే కుటుంబంలో భార్యను ఎంపిక చేసారంటూ చాలా గ్రామాల్లో గ్రామ సభల్లో వాదనలు జరిగాయి. దీంతో గ్రామాల్లో గందరగోళం నెలకొంది. ప్రభుత్వం నుండి అందిన ఉత్తర్వుల ప్రకారం ఒక జాబ్ కార్డులో పేరు కలిగిన వ్యక్తులకు వ్యవసాయ భూమి లేనట్లయితే అర్హత కలిగి ఉంటారని ప్రభుత్వం తెలిపినప్పటికీ ఒక ఇంట్లో ఒకడే కుమారుడు ఉన్నట్లయితే ఆ కుటుంబ సభ్యుల్లో ఏ ఒక్కరికి భూమి ఉన్నట్లయితే ఎలా ఎంపిక చేస్తారంటూ ప్రశ్నిస్తున్నారు. దీంతో లబ్ధిదారుల ఎంపిక అధికారులకు తలనొప్పిగా మారింది..



**గ్రీవెన్స్ కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు ..**

హనుమకొండ జిల్లాలోని దామెర మండలం తక్కళ్లపాడు గ్రామంలో కొందరు గ్రామస్తులు కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. లబ్ధిదారుల ఎంపికలో కొందరు అధికారులు నాయకులతో కుమ్మక్కై అర్హత లేని వారిని ఎంపిక చేశారు.. అంటూ ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ అధికారులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు బుధవారం తక్కళ్లపాడు గ్రామంలో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. బహిరంగ విచారణలో గ్రామస్తులందరితో విచారణ చేపట్టారు. అనంతరం ఆత్మీయ భరోసాపై నివేదికను ఉన్నతాధికారులకు ఉన్నతాధికారులు పంపిస్తామని ఎంపీఓ రంగాచారి తెలిపారు.

# విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించడంలో భాగంగా ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన 1912 టోల్ ఫ్రీ నంబర్ ను సంప్రదించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ నంబర్, 24/7 వినియోగదారులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తారని తెలిపారు. విద్యుత్ సరఫరాలో తలెత్తే ఇబ్బందులు అనగా: ట్రాన్స్ఫార్మర్ల ఫేయిల్యూర్లు, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, లో వోల్టేజీ, బ్రేక్ డౌన్స్, ప్రమాద భరింతగా ఉన్న స్థంబాలు, వైర్లు తదితరవి, విద్యుత్ బిల్లుల సమస్యలు అనగా : పేరు మార్పు, బిల్లులలో తేడాలు, బిల్లుల్లో ఏమైనా హెచ్చుతగ్గులు ఉన్న. విద్యుత్ మీటర్లలో సమస్యలు అనగా, ఆగిపోయిన మీటర్లు, పోయిన మీటర్లు. విద్యుత్ సర్వీసుల సమస్యలు అనగా నూతన సర్వీసు మంజూరు, సర్వీస్ క్యాన్సలేషన్. అన్ని రకాల విద్యుత్ సేవలో ఉన్న సమస్యలకు, అన్ని రకాల విద్యుత్ సమస్యల కొరకు టోల్ ఫ్రీ నంబర్ 1912 సంప్రదించి సేవలు పొందాలని కోరారు. ప్రతి ఒక్క వినియోగదారుడు గుర్తుపెట్టుకునేలా టోల్ ఫ్రీ నంబర్ 1912ను విస్తృతంగా ప్రచారం చేపడుతున్నామని చెప్పారు. అలాగే రైతులకు అవగాహన కల్పించడం కొరకు ఈ నంబర్ ను ప్రతి ట్రాన్స్ఫార్మర్ల పై ముద్రించామని తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదులు సత్వర పరిష్కారం కావడానికి టోల్ ఫ్రీ నంబర్ ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. వినియోగదారుల అభిప్రాయం సైతం తీసుకోబడుతుందని పేర్కొన్నారు. ముఖ్యమైన కార్యాలయాలకి నిరంతర విద్యుత్ సరఫరాకు తగిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను నిర్దేశించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా విద్యుత్ శాఖ మండల అధికారుల ఫోన్ నెంబర్లను తెలిపారు.

1)ములుగు: 9440814942
2)మల్లంపల్లి: 8333923909
3)వెంకటాపూర్: 9440814859
4)గోవిందరావుపేట: 94408 14857
5)తాడ్వాయి: 7901678229
6)ఏటూరునాగారం: 94408 14867
7)కన్నాయిగూడెం : 79016 78232
8)మంగపేట : 9440814941
9)వాజేడు : 9440159490
19) వెంకటాపురం : 94408 1475 :

# ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**మంగపేట, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి ):** మంగపేట మండలం కమలాపురంలో నిడదవోలు శ్రీనివాస్ ఆధ్వర్యంలో హిందూ సామ్రాజ్య స్థాపనకై పోరాడిన వీరుడు, ధీరుడు, కాషాయ దళపతి, ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మానికై కట్టుబడి పోరాటం చేసిన మన చత్రపతి శివాజీ మహారాజ్ ప్రతి హిందూ గుండెల్లో ఉంటాడు అని అన్నారు. హిందువుల పండుగ లాగానే శివాజీ జయంతి వేడుకలను హిందువు ప్రతి సంవత్సరము పండగ లాగా నిర్వహించుకోవాలని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కర్రీ శ్రీనివాస్, మిణుగు తిరుపతి, ఇస్లవత్ శివకుమార్, నిడదవోలు సాయి గౌతమ్, రాజు, నరేష్, చింటూ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలు

**మంగపేట, ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి ):** ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కోడెల నరేష్ మాట్లాడుతూ భారతమాత మొగలుల గుప్పిట్లో చిక్కుకుని విలవిలలాడుతున్న సమయంలో ఓ శక్తి ఈ గడ్డ పై పురుడు పోసుకుంది ఖడ్గం చేతపూని ప్రళయకాల రుద్రరూపాన్ని ధరించింది మొఘలుల సామ్రాజ్యాపు పునాధుల్ని బద్ధలుగొట్టింది దుర్గమమైన మార్గం లో ఓటమన్నదే లేకుండా ఒక్కో దుర్గాన్ని జయిస్తూ మహాసామ్రాజ్యాన్ని స్థాపించి భారతజాతికి ఉపిరిలూది కొత్త జవసత్వాలిచ్చింది ఆ శక్తి పేరే ఛత్రపతి శివాజీ ఆ కారణ జన్మడి కి మనం ఎంతో రుణపడి ఉంటామని ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ , ట్రస్ట్ సభ్యులు పందిరి మోహన్ ,మైల మల్లికార్జున్, మట్టం మహేష్, సీలోజు శ్రీనివాస్, నుతులకంటి కృష్ణ, భూక్య కుమార్, ఆదినారాయణ, సతీష్, మహేష్, వెంకటేష్ ,రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు పరీక్షల ఆందోళనతో ఫలితాలు తారుమారు కావచ్చు

**- లయన్:కెప్టెన్:డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, విశ్రాంత ప్రధానాచార్యులు**



పర్వతగిరి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి)

వార్షిక పరీక్షలు దగ్గరం దుతున్న వేళ కొందరు విద్యార్థినీవి ద్యార్థుల్లో ఆందోళనలు, మానసిక ఒత్తిడులు పెరగడంతో వారి పరీక్షా ఫలితాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని రిటైర్డ్ ప్రిన్సిపల్, బిఎస్సి కెమిస్ట్రీ పార్ట్య పుస్తక రచయిత, ప్రముఖ కాలమిస్టు లయన్: కెప్టెన్: డా: బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం రోజు పర్వతగిరి మండలకేంద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో "పరీక్షల ఒత్తిడిని అధిగమించడం ఎలా ?" అనే అంశంపై అవగాహన కల్పిస్తూ మానసిక ఒత్తిడి లేదా ఆందోళన పెరిగితే అతిగా చెమట పట్టడం, జీర్ణ సంబంధ సమస్యలు, వాంతులు, నిద్రలేమి, చికాకు, విచిత్ర ప్రవర్తన, శ్వాస ఇబ్బందులు, గుండె అతిగా కొట్టుకోవడం, తలనొప్పి, ఏకాగ్రత లోపం, బీపీ పెరగడం, ప్యానిక్ అటాక్ లాంటివి విద్యార్థుల్లో కనిపిస్తాయని తెలిపారు. పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించడానికి ఆశావహ మానసిక పట్టుదల లేదా ఒత్తిడి అవసరమవుతుంది, కాల పట్టిక వేసుకొని ప్రతి సబ్జెక్టుకు తగిన సమయం కేటాయిస్తూ ఇష్టంగా చదివితే ఆశించిన దానికన్న మెరుగైన ఫలితాలు వస్తాయని తెలిపారు. తాను కూడా 50 ఏండ్ల క్రితం పూర్వ విద్యార్థిగా 1975లో ఇదే పాఠశాల నుంచి 10వ తరగతి పూర్తి చేశానని సంతోషం వ్యక్తం చేస్తూ మన దినచర్య ఉదయం 4 లేదా 5 గంటలకు మొదలు కావాలని, రోజుకు కనీసం 8 గంటలు చదవడాన్ని అలవాటు చేసుకొని, క్రమశిక్షణతో ప్రతి గంటన్నరకు ఒక సారి స్వల్ప విరామం తీసుకుంటూ ప్రిపేర్ కావాలని సూచించారు. ఈ సందర్భంగా పాక రమేశ్‌బాబు మాట్లాడుతూ పర్వతగిరి పాఠశాలలో చదివి ఉన్నత స్థాయికి చేరిన డా: బుర్ర మధుసూదన్ రెడ్డి లాంటి ఎందరో నేటి విద్యార్థులకు మార్గనిర్దేశనం చేస్తున్నారని కొనియాడారు. పదవ తరగతి పరీక్ష రాసే విద్యార్థులకు ఈ నెల రోజులు చాలా కీలకమని సమయాన్ని వృథా చేయొద్దని సూచించారు. డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి రచించిన పుస్తకాలను పాఠశాల గ్రంథాలయానికి హెచ్ ఎం చేతుల మీదుగా అందించారు. అనంతరం పిల్లలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు.

## జవహర్ నగర్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో అసెస్మెంట్

**-జాతీయ నాణ్యత ప్రమాణాల అసెస్మెంట్ ను సందర్శించిన డిఎంహెచ్ఓ**



ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):

ములుగు జిల్లా వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జవహర్ నగర్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో జరుగుతున్న జాతీయ నాణ్యత ప్రమాణాల అసెస్మెంట్ ను ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు సందర్శించారు. జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికేషన్ పొందడం వల్ల,రోగి భద్రత,మెరుగైన వైద్య సేవలతో పాటు,ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రం సదుపాయాలు, మౌళిక వసతులుమెరుగవుతాయని,దీంతో ప్రజలకు నాణ్యతతో కూడిన వైద్యసేవలు అందుతాయని తెలిపారు. జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికేషన్ అసెస్మెంట్ కు,ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో సమన్వయంతో పనిచేసిన వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ విపిన్ కుమార్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శ్రీకాంత్,డిపిఓ చిరంజీవి, డిస్టిక్ క్వాలిటీ మేనేజర్ శరత్, లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ డాక్టర్ సంఘమిత్ర,డాక్టర్ చందన, పిహెచ్ ఎన్ శోభ,సూపర్వైజర్ పుష్ప కుమారి,ఆరోగ్య కార్యకర్త ఫాతిమా,ఫార్మసిస్ట్ స్వర్ణలత, వెంకట్ రెడ్డి,హరి,ఆశా వర్కర్లు పాల్గొన్నారు. 7

## మృతురాలి నిరుపేద కుటుంబానికి ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చేయూత



చిట్యాలఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):

మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన పోలంపల్లి బిక్షపతి సతీమణి నీలమ్మ ఇటీవల గుండె పోటుతో మరణించగా వారి కడు నిరుపేద పరిస్థితిని గమనించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి బుధవారం 3వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సాగర సంగం జిల్లా ప్రెసిడెంట్ దేవునూరి చంద్రమౌళి కనుకుల ప్రభాకర్ పోలంపల్లి సుధాకర్ పోలంపల్లి అనిల్ కాటిపెల్లి సదానందం కొల్లూరి రాకేష్ రాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూధర్మ సామ్రాజ్య సంరక్షకుడు చత్రపతి శివాజీ మహారాజ్

**మహనీయులను స్మరించుకుందాం..వారి అడుగుజాడల్లోనే నడుద్దాం ఘనంగా మరాఠా యోధుని జయంతి వేడుకలు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి. .ఘనంగా నివాళులర్పించిన మోటే ధర్మారావు**



మొగుళ్లపల్లి ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):

:మహనీయులను స్మరించుకొని వారి అడుగుజాడల్లోనే నడవాలని హిందూ హృదయ సామ్రాట్..హిందూ ధర్మ రక్షకుడు..హిందూ సామ్రాజ్య స్వరాజ్ కోసం రాక్షసుల్లాంటి ఢిల్లీ సుల్తానులతో, మొఘలాయిలతో యుద్ధం చేసి, హిందూ దేవాలయా లను, హిందూ మహిళలను రక్షించి మొఘల్ పాలకుల నుండి విముక్తి ప్రసాదించిన హిందూ సామ్రాజ్యాధి ,పతి, చత్రపతి బిరుదాంకితుడు, మరాఠా పోరాట యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని మొగుళ్లపల్లి మాజీ సర్పంచ్ మోటె ధర్మారావు అన్నారు. బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని శివాజీ విగ్రహానికి ఆయన పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ తల్లి జిజియాబాయి బోధించిన మహనీయుల గాథలు విని అద్భుతమైన మహా న్నత వ్యక్తిత్వాన్ని ఆపాదించుకుని, తండ్రి షాహజీ ద్వారా పోరాటపటిమను, యుద్ధ విద్యలోని నైపుణ్యా లను అలవర్చు కొని 17 సంవత్సరాల వయసులోని హిందూ ధర్మ సంస్థాపన కోసం నడుం బిగించి. .యుద్ధం చేసిన ఏకైక మరాఠా యోధుడు, హిందూ హృద య సామ్రాట్ చత్రపతి శివాజీ అని అన్నారు. ఔరంగజేబు లాంటి కీచకు లు చత్రపతి శివాజీ మహారాజును ఆయన కొడుకుని చంపాలని ప్రయత్నించిన ఆయన తప్పించుకుని తిరిగి ఔరంగ జేబుపైన యుద్ధం ప్రకటించి హిందూ సామ్రాజ్య విస్తరణ కోసం, హిందూ అభివృద్ధి కోసం, హిందూ మహిళల ఔన్నత్యాన్ని పెంచడం కోసం, మొఘలా యిలతో తీవ్రమైన పోరాటం చేశాడన్నారు.

## ఇసుక క్వారీ యజమాన్యం అక్రమంగా వసూలు చేసిన సొమ్ము రికవరీ చేయాలి

**-ప్రభుత్వాదాయాన్ని గండి కొట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**-ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ**



భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో నడుస్తున్నటువంటి ఇసుక క్వారీ యజమాన్యాలు ఇప్పటివరకు వసూలు చేసిన సొమ్మును రికవరీ చేయాలని లేకుంటే వారి టెండర్లను రద్దుచేసి యజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు. పేదవాళ్లు చిన్న తప్పు చేస్తే అధికారులు కఠిన శిక్షలు వేస్తున్నారు. కానీ ప్రభుత్వానికి భారీ ఎత్తున నష్టం చేస్తూ కోట్లల్లో దండుకొని తిరుగుతున్న వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని తెలిపారు. అదే కాకుండా మండలంలో ఇసుక క్వారీ లో కోట్లాది రూపాయలను అక్రమంగా వసూలు చేసి సొమ్ము చేసుకున్నారని వసూళ్లకు పాల్పడిన క్వారీ యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకొని గవర్నమెంట్ ఆదాయాన్ని గండి కొట్టిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవలసిన బాధ్యత ఉన్నత అధికారులపై ఉందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ డిమాండ్ చేశారు.

## హిందూ సంఘాల ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



చిట్యాల ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):

మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా బిజెపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ జయంతి వేడుకల్లో పాల్గొని చత్రపతి శివాజీ మహారాజ్ వీరాభిమానులు హిందూ సంఘాల నాయకులు చత్రపతి శివాజీ విగ్రహం వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు. వెంకటేష్ గౌడ్ చత్రపతి శివాజీ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తల్లి జిజియా బాయ్ నేతృత్వంలో రామాయ ణ మహాభారతం వంటి గాథలు విని నేర్చుకొని ఉత్తమమైన వ్యక్తిత్వంతో తను నమ్మిన భవాని మాత ఆశీస్సులతో మారాట సామ్రాజ్య స్థాపనకై పూనుకొని హిందూ రాజ్యాన్ని దశదిశల వ్యాపింప చేసిన పోరాట యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. చరిత్రలో గొప్ప జాతీయవాదిగా ధర్మరక్షకుడుగా నిలిచాడని మహిళలపై అపారమైన గౌరవం ఉండే చత్రపతి శివాజీ మహారాజ్ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓ బిసి మూర్చ జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య బీజేవైఎం మండల అధ్యక్షుడు మైదం శ్రీకాంత్ కలవచర్ల కిషోర్ సాధ సదానందం అనుపమ మహేష్ సురేందర్ చింతల రాజేందర్ మహేందర్ బుర్ర అభిజ్ఞ పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపిటిసి



టేకుమట్ల ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):

టేకుమట్ల మండల కేంద్రంలోని స్థానిక చర్చి పాస్టర్ కుమారుడు అభిషేక్, నాగలక్ష్మి ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులకు చిరు కానుక ఆశీర్వదించి ఆశీర్వదించిన మాజీ ఎంపిటిసి ఆది సునీత రఘు. వారివెంట మండల రాజుపటేల్,మచ్చ శ్రీకాంత్,మచ్చ సరోత్తం,సరికొమ్ముల రవీందర్,మాట్ల తిరుపతి,కొల్లూరి సదానందం,మచ్చ రాజేష్,మాట్ల వెంకటేష్,ఏరివెల్లి రాజేష్,ఏరివెల్లి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ కీలకం

నర్సంపేట ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ విభాగం కీలకమని నర్సంపేట నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి నేతృత్వంలో ఈనెల 16నుండి 18వరకు మూడు రోజుల పాటు హైదరాబాద్ లోని మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని ఓ రిసార్ట్ లో జరిగిన సోనియమ్మ కుటీరం యువ క్రాంతి బునియాది శిక్షణ తరగతుల సమావేశానికి హాజరు కావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్ మాట్లాడుతూ నాకు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశాన్ని కల్పించి, మూడు రోజుల పాటు హైదరాబాదులో జరిగే శిక్షణ తరగతుల్లో పాల్గొనే గొప్ప అవకాశాన్ని అందించిన జనహృదయనేత నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నర్సంపేట శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి నా ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ చాలా కీలకమని యూత్ కాంగ్రెస్ లో ఎవరైతే క్రియాశీలకంగా సమర్థవంతంగా చురుగ్గా పని చేస్తారో వారికి కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జాతీయ రాజకీయాల్లో ఉన్న చాలా మంది ప్రముఖులు యూత్ కాంగ్రెస్ లో పని చేసిన వారేనని శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పలువురు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు మాట్లాడిన మాటలని ఆయన గుర్తు చేశారు, అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రజా పాలన అందిస్తున్న పథకాలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అందగా ఉంటూ వారి సమస్యలు పరిష్కరించే దిశగా యూత్ కాంగ్రెస్ నాయకులు అడుగులు వేయాలని సూచించారు, జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి దివేది జీ, జాతీయ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సైద్ ఖాళీద్ అహ్మద్ జీ, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి చేతుల మీదుగా శిక్షణ తరగతుల సర్టిఫికెట్, యూత్ కాంగ్రెస్ బ్యాగ్, బహుమతులను, అందుకోవడం జరిగిందని వారు మాట్లాడుతూ అన్నారు.

# యూత్ కాంగ్రెస్ లో సమర్ధవంతంగా పనిచేస్తే ఉజ్వల భవిష్యత్తు

**- జాతీయస్థాయి నాయకులంతా యూత్ కాంగ్రెస్ నుండి వచ్చినవారే**
**- నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్**



**ఆత్మకూర్, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీలో యూత్ కాంగ్రెస్ చాలా కీలకమని.. ఎవరైతే క్రియాశీల కంగా, సమర్ధవంతంగా యూత్ కాంగ్రెస్ లో చురుగ్గా పనిచేస్తారో వారికి కాంగ్రెస్ పార్టీలో రాజకీయంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని.. ఏఐసిసి, రాష్ట్ర నాయకులు పేర్కొన్నట్టు పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు. 3 రోజుల పాటు మహేశ్వరం నియోజ కవర్గ పరిధిలో జరిగిన యువజన కాంగ్రెస్ శిక్షణ తరగతులలో శ్రీధర్ పాల్గొని సర్టిఫికెట్, బహుమతులు అందుకున్నారు. పరకాల నియోజ కవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్షుడు శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన శిక్షణ శిబిరానికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ సెక్రెటరీ వంశీచందర్, జాతీయ అధ్యక్షులు ఉదయ భాను చిబ్, ఇన్చార్జి కృష్ణ అల్లావర్ వంటి ముఖ్యులు ఎందరో వచ్చి యూత్ కాంగ్రెస్ మార్గదర్శకాలను తెలియ జేసి మాట్లాడుతూ.. యూత్ కాంగ్రెస్ లో కష్టపడి పనిచేసిన వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని.. ఇప్పుడున్న జాతీయ కాంగ్రెస్ రాజకీయాల్లో చాలామంది ప్రముఖులు యూత్ కాంగ్రెస్ లో పనిచేసిన వారేనని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో దేశ భవిష్యత్తు అంతా యువత చేతిలోనే ఉందని అందుకు రాహుల్ గాంధీ ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందంటే యువత కృషి ఎంతో ఉందని యువజన కాంగ్రెస్ నాయకులందరూ ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా ఉంటూ సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరేలా చూడాలన్నారు. మరో నాలుగేళ్లలో రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావడం ఖాయమన్నారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించినందుకు గాను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కి మాదాసి శ్రీధర్ కృతజ్ఞతలు తెలిపారు.

# రంగశాయిపేటలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతోత్సవాలు



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధి రంగశాయిపేటలో ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి వేడుకలను రంగశాయిపేట యూత్ ఫోర్స్(ఆర్ వై ఎఫ్) మరియు హనుమాన్ సేవా సమితి ల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బొడ్రాయి (నెహ్రూ) సెంటర్లో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి పుష్పాలతో అలంకరించి సామూహిక శివ గర్జన చేశారు. గ్రామ పురోహితులు వెలిదే ప్రదీప్ శాస్త్రి శివాజీ మహారాజ్ ప్రతిమ ముందర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 'జై భవాని వీర శివాజీ' అంటూ నినదిస్తూ.. రంగశాయిపేట బొడ్రాయి నుండి శంభునిపేట జంక్షన్ వరకు శోభాయాత్ర నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న పెద్దలు మాట్లాడుతూ హిందూ స్వాభిమానానికి, సాహసానికి ప్రతీక శివాజీ మహారాజ్ అని కొనియాడారు. శివాజీ మహారాజ్ చరిత్రను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని పేర్కొన్నారు. రాబోయే రోజులలో మరింత వైభవంగా శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించే సంకల్పం తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శేర్ల అనిల్ కుమార్, బక్కి రవీందర్, మండల మొగిలి, ఆకారపు రాజగోపాల్, తాళ్లపల్లి అర్జున్, బక్కి రంజిత్, ఆరె కార్తీక్, కుమార్ యాదవ్, విజయ్ చందర్, రాకేష్, శ్రీనాథ్, అశోక్, పరమేష్, కంచ నరేష్, కందికొండ మోహన్, కర్ర కుమార్, సంతోష్, వలపదాసు కృష్ణ మరియు ఆర్ వై ఎఫ్ బాధ్యులు, హనుమాన్ సేవా సమితి సభ్యులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయపర్తి మండల కేంద్రంలో మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బి.ఆర్.ఎస్ నాయకులు.

**రాయపర్తి, ఫిబ్రవరి 19, (ప్రజాజ్యోతి):**



రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారంరాయపర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీలో బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ నాయకులు ఐత రాకేష్‌తండ్రి ఐత ఎల్లయ్య అనారోగ్యంతో మరణించగా వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్ మాజీ ఎం.పి.పి జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఐత కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, మండల పార్టీ నాయకులు ఎండీ అక్బర్, సంకినేని ఎల్లస్వామి, ఐత రాజు, పిరని రాజు, ఐత రవి, సంపత్,తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**రాయపర్తి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** పాలకుర్తి నియోజకవర్గ,శాసనసభ్యురాలు యశశ్విని, ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండలం,కోలన్ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వంగాల యాకమ్మ ,గత కొద్దీ రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా,వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ టీఎం కృష్ణమాచార్యులు, కొండూరు గ్రామ పార్టీ నాయకులు గిరిగాని రాజు మరియు కప్పల అనిల్, గిరిగాని అనిల్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**భూపాలపల్లి బ్యూరో ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** మహాశివరాత్రి వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యుఎస్, వైద్య, ఇరిగేషన్,మత్స్య, విద్యుత్, ఆబ్కారీ, సింగరేణి, ఆర్టీసీ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీన కాళేశ్వర శ్రీ ముక్తేశ్వర స్వామి దేవాలయంలో జరిగే మహా శివరాత్రి వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నదని అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ, పరిశుభ్రమైన త్రాగునీటి సరఫరా, వైద్యం, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులకు సూచించారు. భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆలయ ప్రాంగణాల్లో పారిశుధ్య పనులు క్రమం తప్పకుండా నిర్వహించాలని పేర్కొన్నారు. మహా శివరాత్రి గోడ పత్రికను ఆవిష్కరించారు. సింగరేణి జిఎం రాజేశ్వర రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, మత్స్య శాఖ అధికారి అవినాష్, దేవస్థానం ఈఓ మహేష్ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.




# మృతుని కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం

**-ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్.జిల్లా నాయకులు,శ్రీనివాస్ రెడ్డి.**



**రాయపర్తి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం నిరుపేద కుటుంబానికి 5,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. రాయపర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ కాలనీలో బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ నాయకులు ఐత రాకేష్ తండ్రి ఐత ఎల్లయ్య అనారోగ్యంతో మరణించగా వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, 5,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఎస్.ఆర్.ఆర్.ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతో వారి కుటుంబ సభ్యులకు పంపిణీ చేసిన రాయపర్తి బి.ఆర్.ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాయపర్తి మాజీ సర్పంచ్ గారె నర్సయ్య,మండల పార్టీ సోషల్ మీడియా అధ్యక్షుడు అశ్రఫ్ పాషా, మండల పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, ఐత కుమార్, మండల పార్టీ నాయకులు ఐత రాజు, ఐత మల్లేష్, పిరని రాజు, ఐత రవి, గారే నరేష్ పాల్గొన్నారు.

# పాకాల బయోడైవర్సిటీ పార్క్‌ను సందర్శించిన గురుకుల విద్యార్థులు




**రాయపర్తి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలు ఎన్నో నూతన విషయాలను నేర్చుకుంటారని కళాశాల ప్రిన్సిపాల్ సరిత అన్నారు.రాయపర్తి: పి.ఎం.ఎస్ హెచ్.ఆర్.ఐ పథక ంలో భాగంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల రాయపర్తి విద్యార్థులు వరంగల్ జిల్లాలోని పాకాల బయోడైవర్సిటీ పార్క్‌ని బుధవారం సందర్శించారు. రాయపర్తి పాఠశాల నుండి ఆర్టీసీ బస్సుల్లో పాఠశాల ప్రిన్సిపాల్ సరిత, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను పాకాల సరస్సు, బయోడైవర్సిటీ పార్కుకు ఒక్కరోజు పర్యటనలో భాగంగా తీసుకెళ్లారు.విద్యార్థులకు పార్కులోని వివిధ జాతులకు చెందిన వృక్షాలను వాటి పేర్లను విద్యార్థులకు తెలిపారు. అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్నేక్ వెల్ఫేర్ సొసైటీ వారు విద్యార్థులకు వివిధ రకాల జాతులకు చెందిన పాములను చూపించి వాటి గురించి వివరించడం జరిగింది. విద్యార్థులు పాకాల సరస్సు తోపాటు , పార్కును సందర్శించి ఉదయం నుండి సాయంత్రం వరకు ఆనందంగా గడిపారు. విద్యార్థులకు చదువుతోపాటు, స్టడీ టూర్ లకు తీసుకు వెళ్లడం వల్ల విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో ఎన్నోకొత్త విషయాలను నేర్చుకుంటారని ప్రిన్సిపాల్ సరిత తెలిపారు.

# నూతనంగా ఎన్నికైన జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షునికి శుభాకాంక్షలు



**వర్ధన్నపేట ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి ):** నూతనంగా ఎన్నికైన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం అధ్యక్షులు తళ్ల రవి ని వారి యొక్కస్వగృహంలో వర్ధన్నపేట టౌన్ అధ్యక్షులు చెరిపెల్లి బాబు మరియు వర్ధన్నపేట మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సత్కరించడం జరిగింది...

## బొమ్మరిల్లు ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన సీఐ



**మరిపెడ, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాజీవ్ గాంధీ సెంటర్ లో బొమ్మరిల్లు ఫ్యామిలీ రెస్టారెంట్ ను బుధవారం మరిపెడ సిఐ రాజకుమార్ గౌడ్ ప్రారంభించారు. అనంతరం రాజ్ కుమార్ గౌడ్ బొమ్మరిల్లు ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రొప్రైటర్ వూరుకొండ గణేష్ కి శుభాకాంక్షలు తెలుపుతూ యువత ఉద్యోగ అవకాశాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి అవకాశాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ శ్రీనివాస్, కారంపూడి లింగన్న,కారంపూడి భద్రాచలం,గుండాగాని స్టాలిన్,కే ప్రశాంత్,సర్దార్,కోమటి అరుణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఖిలా వరంగల్ సబ్ రిజిస్టార్ కార్యాలయ పరిధి పెంచాలి

**- మంత్రి కొండా సురేఖకు వినతి పత్రం అందించిన శామంతుల శ్రీనివాస్**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** వరంగల్ నగర ప్రజల సౌకర్యార్థం ఖిలా వరంగల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయ పరిధిలోని ఖిలా వరంగల్ మండలంతో పాటు నగరంలోని కాశిబుగ్గ, రామన్నపేట, దేశాయిపేట, ఏనుమాముల, చింతల్, ఉర్సు, రంగశాయిపేట, ఐనవోలు మండలంతో కూడుకున్న ప్రాంతాలను వరంగల్ తూర్పు ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ ఛైర్మెన్ శామంతుల శ్రీనివాస్ బుధవారం రాంనగర్ లోని మంత్రి స్వగృహంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి కొండా సురేఖ తక్షణమే రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖ కమిషనర్ బుద్ధ ప్రకాష్ కు ఫోన్ ద్వారా సమస్యను తెలిపారు. వెంటనే తగు చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఈ సందర్బంగా శామంతుల శ్రీనివాస్ తో పాటు పలువురు న్యాయవాదులు, దస్తావేజు లేఖరులు మంత్రి సురేఖ కు కృతజ్ఞతలు తెలిపారు.

## నర్సంపేటలో ఘనంగా చత్రపతి శివాజీ 395 వ జయంతి ఉత్సవాలు

**- నర్సంపేట ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**



నర్సంపేట కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ – బజరంగ్దళ్ , అఖిల భారతీయ విద్యార్థి పరిషత్, చత్రపతి శివాజీ యువదల్ ఆధ్వర్యంలో హిందూ ధర్మ రక్షకుడు, హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ 395 జయంతి (ఫిబ్రవరి 19) న వేడుకలను ఘనంగా నిర్వహించారు. శివాజీ నిలువెత్తు చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ఘనంగా పుష్పాలతో జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విశ్వహిందూ పరిషత్ జిల్లా సహా కార్యదర్శి మల్యాల రవి మరియు నర్సంపేట ఉపాధ్యక్షులు రిటైర్డ్ ఉపాధ్యాయులు రవీందర్ శర్మగారు మాట్లాడుతూ " ఎందరో యువకులకు ఆదర్శంగా నిలిచిన నిజమైన మహనీయుడు చత్రపతి శివాజీ మహారాజ్ తన తల్లి, తన గురువు నడిపిన బాటలో భరతమాత కోసం హైందవ ధర్మ రక్షణ కోసం చివరి కంట పోరాడిన హిందూ ధర్మస్థాపకుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని చెప్పారు ప్రతి తల్లిదండ్రులు వారి పిల్లలు పుట్టిన రోజుల సందర్భంగా కేకులు కాదు బాకులతో యుద్ధనీతి నేర్పే విధంగా హిందూ ధర్మరక్షణకు కంకణబద్దులు అవ్వాలని ప్రతి తల్లి తండ్రి పిల్లలకు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత చరిత్రని తెలియచేసి ప్రతి ఒక్కరిని శివాజీ మహారాజ్ లా తీర్చిదిద్దలని పిలుపునిచ్చారు. ఇలా ప్రతి ఇంటిలో ఒక శివాజీ మహారాజ్ ఒక శంబాజీ మహారాజులు తయారయ్యే విధంగా సినిమాలు కానీ నాటక రంగాలలో మరియు పాఠ్యపుస్తకాలలో వీరి చరిత్రలను తెలిపే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని, దీనిని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించే విధంగా ఉండాలని పిలుపునిచ్చారు. జిల్లా బౌద్ధిక్ ప్రముఖ్ భాషబోయిన వెంకటేష్ నర్సంపేట విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు చోల్లేటి జగదీశ్వర్ కార్యదర్శి వేల్పుల శ్రీధర్,ఏబీవీపీ వరంగల్ జిల్లా కన్వినర్ గజ్జల దేవేందర్ భజరంగ్ దళ్ చరణ్ ప్రేమ్ శివ గణేష్, ఏబీవీపీ కార్యకర్తలు ప్రణయ్, ప్రదీప్,రాకేష్, ఛత్రపతి శివాజీ యువ దళ్ కార్యకర్తలు దుర్గ, సాయి, ప్రవీణ్,జీవన్ పాల్గొన్నారు.

# కుక్కను చంపిన తోడేలు(హైనా)

**- భయభ్రాంతులకు గురైన రైతులు**



**వెంకటాపురం, ఫిబ్రవరి 12 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం మరికాల గ్రామపంచాయతీ పరిధిలోని సుడిబాక తోగు గ్రామ సమీపంలో మొక్కజొన్న చేనుకు కాపలాగా ఉంచిన కుక్కను చంపిన తోడేలు(హైనా)వివరాల ఇలా ఉన్నాయి సుడిబాక గ్రామానికి చెందిన పూనెం సుకురాం అనేరైతు కోతుల బెడద నుండి మొక్కజొన్న పంటను కాపాడుకోవడానికి తన పెంపుడు కుక్కను వెంటపెట్టుకొని రాత్రి సమయంలో పంటకు కాపలాగా పడుకునే ఆయన మంగళవారం రోజు రాత్రి కుక్కను చేనువద్ద మంచెకు కట్టేసి భోజనం చేసి వద్దామని ఇంటికి వెళ్ళాడు. తిరిగి వచ్చిన రైతు పడుకోవడానికి మంచెపైకి ఎక్కే క్రమంలో కుక్క వైపు చూడగా అది మిగతాజీవిగా పడి ఉంది. గమనించిన సుకురాం దగ్గరకు వెళ్లి చుట్టుపక్కల ప్రాంతాన్ని అంతా పరిశీలించి చూశాడు . పెద్దపులు అడుగులు పోలిన గుర్తులు ఉండడంతో భయపడి వెంటనే గ్రామంలోకి వెళ్లి తోటి రైతులకు గ్రామ వం న త్తు ల కు తెలిపాడు. అప్పటికే రాత్రి కావడంతో బుధవారం ఉదయం అటవీ శాఖ అధికారులకు తెలియపరిచారు. వెంటనే సంబంధిత అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని చనిపోయిన కుక్కను,మొక్కజొన్న చెను చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో ఉన్న పాదముద్రలను క్షుణ్ణంగా పరిశీలించి ఆ పాద ముద్రలు తోడేలు(హైనా)వి గా గుర్తించారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు,రైతులు ఒంటరిగా పొలాలు, చేలల్లోకి వెళ్లొద్దని,అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫారెస్ట్ అధికారులు,చుట్టుపక్కల ప్రాంతాల రైతులు పాల్గొన్నారు.



# బడా కార్పొరేట్ శక్తులకు ఉడిగం చేసేలా కేంద్ర బడ్జెట్

**- సీపీఎం జిల్లా నాయకులు కొరబోయిన కుమారస్వామి..**



**నర్సంపేట ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఈరోజు ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ ప్రజలను వంచన చేసి బడా కార్పోరేట్ శక్తులకు ఉడిగం చేసే విధంగా ఉందని, ప్రజలకు ఆసరాగా లేని బడ్జెట్ ప్రవేశపెట్టారని దాని నిరసిస్తూ ఈ రోజు నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలి వద్ద సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్బంగా సిపిఎం జిల్లా నాయకులు కొరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదని కేంద్ర ప్రభుత్వం పదే పదే వల్లెవేస్తున్న వికసిత్ భారత్ ఇలాంటి వైఖరితో సాధ్యమవుతుందా అని పునర్ సమీక్షించుకోవాలని డిమాండ్ చేశారు .ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదు. దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్ గారూ, దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరం పది సంవత్సరాలనుండి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటున్నది కేంద్ర ప్రభుత్వంళీ. 2024 ఆంధ్రప్రదేశ్ బడ్జెట్, 2025 ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల కోసం బడ్జెట్ పెట్టారు 2026 యూపీ బడ్జెట్, 2027 గుజరాత్ కోసం బడ్జెట్ పెడుతారా యావత్ దేశానికి సరిపోయే బడ్జెట్ ఎప్పుడు పెడతారని ప్రశ్నించారు. బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా తెలంగాణ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా అని విమర్శించారు . ఇది కేంద్ర బడ్జెట్ లా లేదు, కేవలం మూడు, నాలుగు రాష్ట్రాల బడ్జెట్ లాగా ఉందని అన్నారు తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలు ఉండి తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించినట్లు అని విమర్శించారు తెలంగాణతో తమకు బంధం లేదని బడ్జెట్ ద్వారా మరోసారి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరూపించింది. కేంద్ర జీడీపీకి 5. 1శాతం కాంట్రిబ్యూట్ చేస్తున్న తెలంగాణ మరోసారి మోస పోయిందని ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ట్రైబల్ యూనివర్సిటీకి ఇవ్వాల్సిన నిధులు కూడా ఇవ్వకపోవడం బాధాకరం తెలంగాణకు నిధులు కేటాయించక పోవడం దారుణమని అన్నారు . రాష్ట్ర ప్రయోజనాల కోసం బీజేపీ చేసిందేం లేదు అని కేంద్రం బడ్జెట్ ద్వారా నిధులు రాబట్టుకోవడంలో బిజెపి ఎంపీలు విఫలమయ్యారని . బీజేపీ పార్టీ తీరు వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని నిధుల కేటాయింపు సంగతి దేవుడెరుగు, విభజన చట్టంలో పొందుపరిచిన హామీలను కూడా కేంద్రం నెరవేర్చలేకపోయిందని . కేంద్రానికి మద్దతు పలికిన జనతాదళ్ (యూ) బీహార్లో వివిధ అభివృద్ధి పనులకు గతేడాది రూ. 26,000 కోట్ల సాయం, 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్, గయాలో పారిశ్రామిక కారిడార్, నూతన విమానాశ్రయాలు, మెడికల్ కాలేజీలకు సాయం తదితరాలు పొందింది. ఎన్నికలు దగ్గర ఉన్నాయని ఇప్పటి బడ్జెట్ లో బిహార్ కు మరిన్ని వరాల జల్లు కురిపించారు. బిహార్ లో మఖాన బోర్డు ఏర్పాటు,మిథిలాంచల్ లో వెస్టర్న్ కోసి కెనాల్,ఐఐటీ పాట్నా విస్తరణ,బిహార్ లో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు,ఫడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. 8 సీట్లు ఇచ్చి బీజేపిని గెలిపిస్తే తెలంగాణ ప్రజలకు మొండి చెయ్యి ఇచ్చారని 8 మంది బిజేపీ ఎంపీలు, రాష్ట్రానికి ప్రత్యేకంగా 8 రూపాయలు కూడా అధికంగా సాధించిన దాఖలాలు లేవు అని అన్నారు తెలంగాణలో ప్రాజెక్టుల సంగతి ఏమిటి? పునర్విభజన చట్టం హామీల పరిస్థితి ఏమిటి దేశ ప్రయోజనాలు కాపాడటంలో బీజేపీ వైఫల్యం చెందిన విషయాన్ని దేశ ప్రజలు గమనించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి , హన్మకొండ శ్రీధర్,పట్టణ నాయకులు గడ్డమీద బాల కృష్ణ, కంది కొండ రాజు, బుర్రి ఆంజనేయులు, ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ ,కార్తీక్ అనిల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజి జయంతి వేడుకలు



**హసన్ పర్తి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** హసన్ పర్తి నగరంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మారం తిరుపతి గారి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి చత్రపతి శివాజీ మహారాజ్ గారి చిత్రపటానికి పూలమాలవేసి వారికి నివాళులర్పించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి రైల్వే బోర్డ్ మెంబర్ మేకల హరిశంకర్ గారు మాట్లాడుతూ భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన దీరుడు, హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ గారు అని అన్నారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మార్నెల్లి రామచంద్రారెడ్డి గారు, సీనియర్ నాయకులు దాది మధుసూదన్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్,మాజీ మార్కెట్ డైరెక్టర్ చకిలం రాజేశ్వరరావు, ఎర్రగట్టు దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, ఆర్మీ శ్రీనివాస్, చెన్నూరి రవీందర్,శీలం బిక్షపతి, కందుకూరి శ్రీకాంత్,వేల్పుల మహేందర్, పెద్దమ్మ కుమారస్వామి, మారం రాజేష్, బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు కుంబర్కర్ సాయి, రామిశెట్టి అశోక్, చొక్కాం మహేందర్, నంద రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు కృషి చేయాలి డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ



**నర్సంపేటఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** నర్సంపేట డిపో సిబ్బంది ప్రయాణికులకు ఉత్తమ సేవలను అందిస్తూ సంస్థకు ఆదాయాన్ని సమాకుర్చడానికి కృషి చేయాలనీ డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి అన్నారు. ఎండి సజ్జనార్ ఆదేశాలమేరకు నర్సంపేట డిపో లో ఫవర్ అనే శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి ఉద్యోగులకు పలు సూచనలు చేసారు. ఇట్టి తరగతులను పర్యవేక్షణ చేసిన వరంగల్ రిజియన్ డిప్యూటీ కేశరాజు భాను కిరణ్ మాట్లాడుతూ ప్రయాణికులకు సేవలు అందించేందుకు కండక్టర్లు, డ్రైవర్లు అందుబాటులో ఉండాలని ఆర్టీసీ సిబ్బంది సహకారంతో మహా లక్ష్మి పథకం విజయవంతంగా నడుస్తుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, ఎంఎఫ్ ప్రభాకర్, ఎస్టిఐ వెంకటేశ్వర్లు, సేఫ్టీ వార్డెన్ బాబు, ఏ డి సి మల్లికార్జున్, డిపో సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

**టేకుమట్ల ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
మండలంలోని రామకృష్ణాపూర్(టి), టేకుమట్ల గ్రామ ఆరే కుల సంఘం అధ్యక్షులు వరికెల కృష్ణారావు, బొంపల్లి గోవిందం ఆధ్వర్యంలో చత్రపతి శివాజీమహారాజ్ జయంతి వేడుకలనుఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా మాజీ జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఆది సునీత రఘు పాల్గొన్నారు. చత్రపతి శివాజీ మహరాజ్ వీరాభిమానులు రామకృష్ణాపూర్(టి) గ్రామం నుండి టేకుమట్ల అంబేద్కర్ సెంటర్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించారు .చత్ర ᐟపతి శివాజీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిపూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి నారు. అనంతరం వారుమాట్లాడుతూ హిందూ హృదయ సామ్రాట్ ధర్మపరి రక్షణలో వీర విరాట్ 17 ఏళ్లకేశత్రు వువెన్నులో వణుకు పుట్టించిన యోధు డు మొగˇలు సైతం వెనకాడే విధంగా లక్ష్యసైన్యాన్నితయారుచేసినసమర్థుడు 27 ఏళ్లపాటుయుద్ధభూమిలో వెన్ను చూపనిశత్రుభయంకరుడు మరాఠా సామ్రాజ్య స్థాపనకై పూను కొని హిందూ రాజ్యాన్ని దశదిశల వ్యాపింప చేసినపోరాట యోధుడు . చత్రపతి శివాజీ మహారాజ్ అని కొనియాడారు. చరిత్రలో గొప్ప జాతీయవాదిగా ధర్మ రక్షకుడి గానిలి చాడని చత్రపతి శివాజీమహారాజ్ నీ ఆదర్శంగాతీసుకొని



ముందుకెళ్లాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఆరె కుల సంఘం మండల అధ్యక్షులు కౌడగాని మహేందర్,మాజీ సర్పంచ్లు గుని గంటి మహేందర్,పొలాల సర్వోత్తమ్ రెడ్డి, రామారావు, జగన్మోహన్రావు, సాంబశివరావు,అంబరగొండ బుచ్చయ్య,మహేందర్, రాజేశ్వర రావు,కిషన్ రావు,బొంపల్లి కృష్ణ, నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ఆర్ఎంను ఘనంగా సన్మానించిన బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీ

**నర్సంపేట/ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
ఆర్టీసీ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి నిరంజన్ ఆధ్వర్యంలో బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా రీజినల్ నూతన కమిటీ బుధవారం ఆర్ఎం విజయ భానును ఆయన కార్యాలయంలో శాలువతో ఘనంగా సన్మానం చేసి పుష్పగుచ్ఛం అందించారు.



ఈ సందర్భంగా నిరంజన్ నూతనంగా ఏర్పడిన బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం వరంగల్ రీజినల్ నూతన కమిటీలోని ప్రతి ఒక్కరిని ఆర్ఎం విజయభానుకు పరిచయం చేయిస్తూ లెటర్ హెడ్ ను అందించారు. నూతన కమిటీకి సహకారం, ప్రోత్సాహం అందించాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నిరంజన్ ఆర్ఎంను కోరగా సానుకూలంగా స్పందించారు. అనంతరం డిప్యూటీ ఆర్ఎం భాను కిరణ్ ను శాలువతో సన్మానం చేశారు. ఈ సన్మాన పరిచయ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల ఉమ్మడి వరంగల్ జిల్లా చీఫ్ అడ్వైజర్ ఎంఎస్. రావు, రీజినల్ అధ్యక్షులు గొలనకొండ వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ వి. అంజనీదేవి, వేముల రవి, ఉపాధ్యక్షులు ఎం. మంజుల, రీజినల్ కార్యదర్శి మాదారపు సాంబయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ దద్దనాల ఉమాదేవి, కోశాధికారి పి. రాధిక, జి.ఎస్. పాణి, పరకాల డిపో ప్రెసిడెంట్ కె.దేవేందర్, సెక్రటరీ కె. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుకలు



**ఆత్మకూరు, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
పూర్వ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆత్మకూరు మండలం అక్కంపేట పాఠశాలలో 1999-2000 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు బుధవారం సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా, ప్రస్తుత స్కూల్ పిల్లలకి స్పోర్ట్స్ డ్రెస్సెస్ డొనేట్ చేయడం జరిగింది. తరువాత వారికి అటెండర్ గా సేవ చేసిన సరస్వతి కి కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రస్తుత హెచ్ ఎం విజయ్ కుమార్, మల్లిఖార్జున్ సార్, పీఈటి రజిత, పూర్వపు మాథ్స్ టీచర్ భేతి రమేష్, మరియు పూర్వ విద్యార్థులు కొక్కరకకొండ రాజు, అశోక్, గోపు మల్లేష్, గుర్రం వేణు, సిరిమళ్ళ రాజు, ముల్క రాజు, వాసరి క్రిష్ణ ప్రసాద్, అశోక్, భాస్కర్, రాదారపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి

**-జీవితంలో నిలదొక్కుకునేందుకు పదవ తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్ -జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇష్టపడి బాగా చదువుకొని బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని పదవ తరగతి విద్యరులకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హితవు పలికారు. బుధవారం సాయంత్రం వరంగల్ నగరంలోని ఖిలా వరంగల్ ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి 10వ తరగతి విద్యార్థులకు భోదిస్తున్న ప్రత్యేక తరగతులు, అందిస్తున్న స్నాక్స్ ను పరిశీలించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. తరగతి గదిలో విద్యార్థులను పలు సబ్జెక్టుల్లో ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. పదిలో పదికి పది పాయింట్లు సాధించాలని అన్నారు. మీరు పది సంవత్సరాల తరువాత ఎటువంటి ఉద్యోగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో, ఆ ఆలోచనకు ఇప్పుడే అంకురార్పణ చేసేసుకోవాలని అన్నారు. జీవితంలో నిలదొక్కుకొనేందుకు పదవ తరగతి పరీక్షలు టర్నింగ్ పాయింట్ అని అన్నారు. ప్రణాళికా బద్ధంగా చదవి ఉత్తమ ఫలితాలు సాదించాలని సూచిం చారు. విద్యార్థులు చదువును నిర్లక్ష్యం చేయకుండా, లక్ష్యాన్ని నిర్దేశించుకుని పట్టుదలతో బాగా చదివి ఉన్నత స్థానాలలో



నిలబడి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. కష్టపడుతూ ఇష్టపడి చదువుకోవాలని అన్నారు. విద్యార్థులకు పరీక్షలు రాసే ప్యాడ్ లను కలెక్టర్ అందించారు. కలెక్టర్ మాట్లాడుతూజిల్లా అధికారులు బుధవారం సాయంత్రం జిల్లాలోని 125 ప్రభుత్వ పాఠశా లలో పదవ తరగతి ప్రత్యేక క్లాసుల నిర్వహణ, సాయం త్రం విద్యార్థులకు అందిస్తున్న స్నాక్స్ ను పరిశీలించి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచేలా ప్రోత్సహించడం జరిగిందన్నారు. పదవ తరగతి విద్యార్థులకు బోర్డు పరీ క్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థిపై దృష్టి సారి ంచి వారు ఉన్నత మార్కులు సాధించే దిశగా సన్నాహా లు చేయాలని ఇప్పటికే పాఠశాల యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. డిఆర్ఓ విజ యలక్ష్మి, ఖిలా వరంగల్ మండల తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంఈఓ పాల్గొన్నారు.

# దామెర గ్రామంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
ఎల్కతుర్తి మండలం దామెర గ్రామంలో అరె కుల సంఘం అధ్యక్షుడు కదం రాజు ఆరె సంఘం జెండా ఎగురవేసి శివాజీ విగ్రహానికి పూలమాల వేశారు. భారత మాత ముద్దు బిడ్డ,దేశభక్తి,దిరత్వానికి, ధైర్యశీలికి మారు పేరు ఛత్రపతి శివాజీ ఆయన అడుగుజాడల్లో నడచి హిందువుల గౌరవాన్ని కాపాడాలని అన్నారు పరిపాలనలో శత్రువుల నుండి ప్రజలను రక్షించి, స్త్రీల పట్ల గౌరవ మర్యాదలు ఇసిగిన ఘనత శివాజీ డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇంద్రసేన రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ఆరె సంఘం కార్యదర్శి సుకినే సంతాజీ, బాపు



రావు,రాజేందర్, ప్రభాకర్,కృష్ణ,రమేష్ ,రాములు, లక్ష్మణ్,రవీందర్ రెడ్డి,నగేష్,భిక్షపతి,గణేష్, ఆరె కుల సంఘ సభ్యులు,శివాజీ విగ్రహ కమిటీ పాల్గొన్నారు.

# మండలంలో మాల్దీవ్స్ బృందం పర్యటన

**-ములుకనూరు సహకార సంఘాన్ని సందర్శించిన మాల్దీవ్స్ బృందం**



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
. మాల్దీవుల బృందం మండలంలోని సంఘాలలో పర్యటించి సంఘాల అభివృద్ధిపై వివరాలు తెలుసుకున్నారు. గత రెండు రోజులుగా మాల్దీస్ బృందం మండలంలోని మహిళల చే నిర్వహిస్తున్న ముల్కనూర్ మహిళా స్వకృషి డైరీని ,ముల్కనూర్ గ్రామపంచాయతీ, ఐకెపి సంఘాలను, ముల్కనూర్ సహకార సంస్థలను పరిశీలించి అవగాహన కల్పించుకున్నారు . ఇటి సంఘాల అభివృద్ధి పై అధికారులు వారికి పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మాల్దీవుల ప్రజాప్రతినిధుల బృందం ములుకనూరు సహకార సంఘాన్ని సందర్శించినారు ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి సంఘ కార్యకలాపాలను వారికి పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించినారు. కార్యక్రమంలో మాల్దీవుల ట్రైనర్ హుస్సేన్ వాది, అడ్మిన్ ఆఫీసర్ ఈమా, ఎన్ఐఆర్డీ కో ఆర్డినేటర్ అరుణ్ రాజ్ తదిత రులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ చిన్నారులకు యూనిఫామ్




**దామెర,ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
అంగన్వాడీ చిన్నారులకు యూనిఫామ్ అందించారు. హనుమకొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ, ఐసిడిఎస్ పరకాల ప్రాజెక్ట్, దామెర సెక్టార్ లోని దామెర, లేదెళ్ళ, సింగరాజుపల్లి, పులుకుర్తి, కొగిల్వాయి, వెంకటాపూర్ గ్రామాలలోని 20 అంగన్వాడి కేంద్రాలలోని 320 మంది చిన్నారులకు యూనిఫామ్స్ అందించారు. 3-6 సంవత్సరంల ప్రీ స్కూల్ చిన్నారులకి మహిళా శిశు సంక్షేమశాఖ నుండి నూతనంగా రూపొందించిన యూనిఫామ్ బుధవారం ఇవ్వడం జరిగింది. నూతన విద్యా విధానంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక విద్యా పాఠశాలలుగా తీర్చిదిద్దడంలో భాగంగా అంగన్వాడి చిన్నారులకి ఆటపాటలతో విద్యను అందిస్తూ అంగన్వాడీ కేంద్రాలను ఆహ్లాదకరంగా ఆకర్షణీయంగా మార్చడంలో భాగంగా.. చిన్నారులకు యూనిఫామ్ అందివటం అంగన్వాడీ కేంద్రాలకు ఆట వస్తువులను సమకూర్చటం ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడి కేంద్రాలలో సౌకర్యాలు కలిపిస్తూ ఆకర్షణీయంగా రూపుదిద్దడం జరుగుతుందని ప్రజలందరూ ఐసిడిఎస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని, చిన్నారులకు ఆహ్లాద కరమైన వాతావరణంలో సంపూర్ణ భాల్యభివృద్ధి అందించటం జరుగుతుందని దామెర సెక్టార్ సూపర్వైజర్ జే రాణి కోరడం జరిగింది. దామర అంగన్వాడీ టీచర్స్ వాణి, శోభారాణి, కోమల, రజిత, వనజ, గౌరీ, రమ, ఫాతిమా పుష్పలీల, జయ పాల్గొనడం జరిగింది.

# పట్టభద్రులూ ! వైఎస్ఆర్ కు పట్టం కట్టండి.

**-ట్రస్మా భీమదేవరపల్లి శాఖ ఆధ్వర్యంలో ప్రచారం**

**-యాదగిరి శేఖర్ రావుకు మద్దతుగా ప్రైవేట్ ఉపాధ్యాయులు**



**భీమదేవరపల్లి ,ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
మండలంలోని ముల్కనూర్ గ్రామంలో బుధవారం భీమదేవరపల్లి ట్రస్మా మండల శాఖ ఆధ్వర్యంలో పట్టభద్రులను కలుస్తూ, ఇండిపెండెంట్ అభ్యర్థి ట్రస్మా స్టేట్ చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావును భారీ మెజారిటీతో గెలిపించాలని పటభద్రులను కోరారు. ట్రస్మా నాయకులు మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రుడు ఎమ్మెల్సీ అభ్యర్థికి అం డగా అన్ని ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఏకపక్షంగా ప్రచారం చేస్తూ, ఆయన గెలుపుకు కృషి చేస్తున్నారు. మాజీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కాశిరెడ్డి ఆదిరెడ్డి, ఎమ్మెల్సీ మండల కన్వీనర్ వేరే యాదగిరి, కో. కన్వీనర్ కొండపత్రి రాజేశం పాల్గొన్నారు.

## అక్రమ పట్టాలను తొలగించాలి



**మహాముత్తారం, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన పులియాల లాస్మయ్య పులియాల మల్లయ్య, పులియాల దుర్గయ్య ముగ్గురు అన్నదమ్ములు గత 40 సంవత్సరాలనుండి పోడుభూమి సాగు చేసుకొని జీవనం సాగిస్తున్నామని అన్నారు మాభూములను 2011-2012లో రాళ్లబండి సమ్మయ్య అక్రమంగా భూమి పట్టాలు చేసుకొని మమ్మల్ని బెదిరింపులకు గురిచేస్తున్నాడని తెలిపారు. మాకు కోర్టు నుండి నోటీసులు పంపించడం జరిగిందని అన్నారు. ఇంజక్షన్ ఆర్డర్ ఇవ్వాలని కోర్టు ద్వారా కోరామని తెలిపారు. గత 40 సంవత్సరాలనుండి ఈ భూమిని నమ్ముకొని జీవనం సాగిస్తున్నామని మా భూములను అప్పుడునటువంటి అధికారులతో ఒప్పందం కుదిరించుకొని మా భూములను అక్రమంగా పట్టాలు చేయుంచుకున్నారని తెలిపారు. ఈ విషయంలో అధికారులు స్పందించి సర్వే చేసి మాకు న్యాయం చేయాలని కోరారు.

## శంభునిపేటలో ఘనంగా శివాజీ జయంతి ఉత్సవాలు



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు నియోజకవర్గం 42వ డివిజన్ పరిధి రంగశాయిపేట శంభునిపేట జంక్షన్ లో బీజేపీ ఖిలా వరంగల్ మండల పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి అర్జున్ ఆధ్వర్యంలో బుధవారం చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి హిందూ బంధువులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ హైందవ సామ్రాజ్య స్థాపనే ధ్యేయంగా మొగలాయిలను ఎదిరించిన ధీరుడు, ధర్మ రక్షణనే తన ప్రాణంగా భావించిన కర్మవీరుడనీ, ఆసేతు హిమాచలం హైందవ సామ్రాజ్య స్థాపన గావించి, ఛత్రపతిగా రాజ్యపాలన చేసిన సమస్త హైందవ జాతి హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ అని కొనియాడారు. అనంతరం ప్రజలకు పండ్లు, మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కందగట్ల సారంగపాణి, బక్కి రంజిత్, శేర్ల అనిల్ కుమార్, చాపల నాగరాజు, అరె కార్తీక్, దూడ పరమేష్, దుబ్యాల అశోక్, కృతం రంజిత్, ముత్తినేని విజయ్ చందర్, గాదె రాకేష్ అధిక సంఖ్యలో హిందూ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన..!



**సంగెం,ఫిబ్రవరి19(ప్రజాజ్యోతి):**
మండలంలోని నల్లబెల్లి గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాటలు పడుతూ చైతన్యం కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కు పొందాలని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన పవిత్రమైన ఓటు హక్కుతో ప్రజా సేవకోసం పరితపించే నాయకుణ్ణి ఎన్నుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ జూపాక శివ,సభ్యులు హింగే అరవింద్ కుమార్,రామంచ భారత్,అంకం రామనాథం,కండకట్ల రామకృష్ణ,ఇల్లందుల సతీష్,రాజు,మరములా ఆనందం,ఈటెల సమ్మన్న, మాటేటి అనిత, మైదంర్ఖూన్సీ,గుగులోతు శాలిని,మేకల విజయ,జడల హరిత తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటలను పరిశీలించిన మాజీ సర్పంచ్

**- అన్నదాలకు అండగా ఉండాలని ప్రజలకు పిలుపు**
**- ఆర్గనైజర్ల వందల కోట్ల అక్రమాలపైన విచారణ చేపట్టాలని డిమాండ్**



**వెంకటాపురం,ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం అన్నదాతలకు అండగా నిలవడం సమాజ సామాజిక బాధ్యతని మాజీ సర్పంచ్ కొర్స నర్సింహా మూర్తి అన్నారు. బుధవారం ఆయన వాజేడు మండలంలోని ఆరుగుంట పల్లి,వెంకటాపురం మండలంలోని రాచపల్లి,మొట్లగూడెం గ్రామాల్లో సాగు చేసిన మొక్క జొన్న పంటలను క్షేత్ర పరిశీలన చేశారు. ఆరుగుంటపల్లి రైతులు గత సంవత్సరం నుండి సింజెంట మొక్కజొన్న సాగు చేస్తూ దిగుబడి రాక నష్టపోతున్నామని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. గత ఏడాది ఇదే విత్తనం వేసి దిగుబడి రాక నష్టపోతే నష్టపరిహారం ఇవ్వలేదని వాపోయారని తెలిపారు. ఈ ఏడాది కూడా రైతులు వేయబొమని చెప్పినప్పటికి దిగుబడి రాకపోతే నష్టపరిహారం చెల్లిస్తామని రైతులకు హామీ ఇచ్చినట్టు ఆయన తెలియజేసారు. మాన్ సెంట్, హైటెక్, సింజెంట విత్తన కంపెనీల ఏజెంట్ల మాటలు నమ్మి మొక్కజొన్న పంటలు వేసి తీవ్రంగా నష్టపోయమని రైతులు తెలిపారని అన్నారు. రాజకీయ పార్టీల ముసుగులో ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ప్రజలను మోసం చేస్తూ రాజకీయాల్లో కొనసాగడం సిగ్గు చేటన్నారు. రాజకీయాలను వ్యాపారాలుగా మార్చుకొని పబ్బం గడుపుతున్నట్లు పేర్కొన్నారు. బాండ్ వ్యవసాయం అని నోటి మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని ,నష్టపోయిన రైతులకు కంపెనీ నియమ నిబంధనల ప్రకారం నేరుగా రైతు ఖాతాల్లోనే డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్గనైజర్ల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దని అన్నారు. మొక్కజొన్న కుంభకోణం పైన సమగ్రవిచారణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ను కోరారు. రెండు మండలాల్లోని మొక్కోజొన్న రైతులు కలిసి కట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంజ మహేష్,పాయం రాంబాబు,ప్రవీణ్,పర్శిక సురేష్ మొక్కజొన్న రైతులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతల దీవెనలతో అందరూ సంతోషంగా ఉండాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి) :**
గ్రామదేవతల దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని మాధవరావుపల్లి కాలనీలో గత రెండు రోజులుగా పండుగ వాతావరణంలో శ్రీలక్ష్మి, భూలక్ష్మి (బొడ్రాయి) విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు నిర్వహిస్తుండగా బుధవారం మధ్యాహ్నం జరిగిన ప్రతిష్ఠాపన మహోత్సవంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు అర్చకులు, గ్రామస్థులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ నేతలు డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామదేవతల వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీలక్ష్మి, భూలక్ష్మి పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు.

# కార్పొరేట్, మతోన్మాద ఆర్ఎస్ఎస్, బిజెపి ఫాసిజాన్ని ప్రతిఘటిద్దాం

**-సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కొత్తగూడ గంగారాం సంయుక్త కార్యదర్శి ల్యాదల్ల రాజు**



**కొత్తగూడ ఫిబ్రవరి19(ప్రజాజ్యోతి) :**
దేశంలో ప్రజాస్వామ్యం లౌకికవాదం పిడరలిజంలకై ప్రతి ఒక్కరూ పోరాడాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల సహాయ కార్యదర్శి ల్యాదల్ల రాజు పిలుపునిచ్చారు. బుధవారం చలో ఢిల్లీ కార్యక్రమం పిలుపులో భాగంగా కొత్తగూడ మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ల్యాదల్ల రాజు మాట్లాడుతూ ఈ సంవత్సరం బడ్జెట్ కేటాయింపులో కేంద్రం కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు అనుగుణంగా బడ్జెట్ కేటాయించడం జరిగిందని ఉపాధి కల్పనపై, కనీసం రైతులకు మద్దతు ధరపై బడ్జెట్ కేటాయించకపోవడం చాలా బాధాకరమన్నారు. సామాన్య ప్రజల కొనుగోలు శక్తిని పెంచే విధంగా రైతు రుణ మాపిపై దృష్టి పెట్టకుండా ఆదాని, అంబానీ లాంటి అనేకమంది కార్పొరేట్ దొంగలకు లాభాలు చేకూర్చే విధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించడం విడ్డూరమన్నారు. దేశంలో నెలకొన్న కార్పొరేట్, మతోన్మాద ఆర్ఎస్ఎస్, బిజెపి పాసిజాన్ని అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించి ఒంటరిని చేసి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సంయుక్త మండల నాయకులు కంగాల పాపన్న, రాజబోయిన రాజు, అప్పారావు, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

## పాటల గాయకుడు బుర్రసాగర్ సోదరుడు మృతి



**మొగుళ్లపల్లి ఫిబ్రవరి19(ప్రజాజ్యోతి) :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ముల్కలపల్లి గ్రామానికి చెందిన పాటల గాయకుడు బుర్ర సాగర్ గౌడ్ సోదరుడు బుర్ర రమేష్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో భాధపడుతూ ఈరోజు మృతి చెందగా సాగర్ తోటి కళాకారులు కళాకారుల సంఘం జిల్లా నాయకుడు నిమ్మల వెంకటేష్ బృందం రమేష్ అంతిమ యాత్రలో పెద్ద ఎత్తున పాల్గొని రమేష్ భౌతిక దేహానికి ఘనంగా నివాళులర్పించారు.

# కోటగుళ్ళు లో కేడీసీ కళాశాల విద్యార్థుల బృందం పరిశోధన

**-విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే గండ్ర**

**గణపురంఫిబ్రవరి19(ప్రజాజ్యోతి) :**
గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం గణపేశ్వరాలయం కోట గుళ్ల లో హనుమకొండ కు చెందిన కాకతీయ డిగ్రీ కళాశాల బృందం విద్యార్థులు బుధవారం పరిశోధన నిర్వహించారు. కోటగుళ్లు సందర్శించిన వారు కోట గుళ్ళ ఆలయ నిర్మాణం, ఆలయం నిర్మించిన టెక్నాలజీ విధానం పై పరిశోధన చేపట్టారు. హనుమకొండ చెందిన ప్రభుత్వ కాకతీయ డిగ్రీ కళాశాల జిజ్ఞాస ప్రాజెక్టు కు ఎంపిక కాగా ప్రాజెక్టు పరిశోధనపై హిస్టరీ లెక్చరర్ సమ్మయ్య ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ఆలయ పరిసర ప్రాంతాలను పరిశోధన చేపట్టారు. కాకతీయులు నిర్మించిన కోటగుళ్లతో పాటు రేగొండ మండలంలోని పాండవుల గుట్టలు పరిశోధించి కోటగుళ్ళు పాండవుల గుట్ట చరిత్రను మార్చి 5వ తేదీన హైదరాబాద్ లో ఏర్పాటుచేసిన సెమినార్ లో వివరించనున్నారు. పరిశోధనకు వచ్చిన కేడీసీ విద్యార్థుల బృందాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అభినందించారు. విద్యార్థులు రాహుల్,అఖిల్,విరాహుల్,రవీందర్ పాల్గొన్నారు.



# పంచాయతీల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి..!

**- గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని బుధవారం ఎంపీడీవో మంగమ్మకు మండలంలోని గ్రామపంచాయతీల కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు.**



**గార్ల, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని బుధవారం ఎంపీడీవో కు మండలం లోని గ్రామపంచాయతీల కార్యదర్శు లు వినతి పత్రం అందజేశారు. మహ బూబాబాద్ జిల్లా గార్ల మండలం కేంద్రంలోని మండల పరిషత్ కార్యా లయంలో ఎంపీడీవో మంగమ్మ పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రం సమర్పించారు. పంచాయతీ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ఆ వినతి పత్రంలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలోని గ్రామ పంచాయతీల్లో గతేడాది ఫిబ్రవరి 24న పంచాయితీల పాలకవర్గం కాల పరిమితి ముగి సింది. పాలక వర్గం గడువు ముగిసిన తరువాత పంచాయితీలలో రోజు వారీగా పారిశుద్ధ్య నిర్వహణ, ట్రాక్టర్ డీజిల్, దాని మరమ్మత్తులు, బ్లీచింగ్ పౌడర్, బయోటెక్స్ పారిశుద్ధ్య సామాగ్రి, వీధి దీపాల నిర్వహణకు షాపుల్లో చెక్‌లు అందజేశామని తెలి పారు. కానీ ఆ బిల్లులు పేమెంట్ కాక ఆగస్టు వరకు పెండింగ్‌లో ఉన్నాయి. వచ్చే వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండాలంటే తాగునీటి నిర్వహణ సమర్ధవంతంగా చేయాల్సి ఉంటుందన్నారు. ఈ నెలాఖరు కల్లా పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో గార్ల మండల పంచాయతీ కార్యద ర్శులు కిషన్,రాజేందర్,కిరణ్,లలిత, సరస్వతి,కుమార్,వేంకటేశ్వర్లు,తది తరులు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**-కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన న్యాలా అశోక్ రమేష్ యాదవ్**

**సంగెం,ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** మండలంలోని వెంకటాపురం గ్రామంలోని ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు బుధవారం రోజున ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఛత్రపతి మహరాజ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నమస్కరిం చారు. శివాజీ మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా న్యాలా అశోక్ యాదవ్ మాట్లాడుతూ.. ధైర్యానికి, ధీరత్వానికి మరో పేరు శివాజీ అని పేర్కొన్నారు. సమాజ హితం కోసం పని చేసిన శివాజీ మహరాజ్ ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ వేడుకలో న్యాల రమేష్,నాగరాజు,సాయి,పవన్, గ్రామస్తులు,యువ కులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం లో వ్యక్తి మృతి



**ఐనవోలు ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి ):** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన నాంపెల్లి మధు, సుమారు 35 సం,, తండ్రి కుమారస్వామి హసన్ పర్తి వద్ద తన కూతురి నీ చూసి వస్తున్న క్రమం లో పంతిని శివారు లోని ఏకశిలా స్కూల్ ము ందు రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడిక్కడే మృతి, మృతునికి ఇద్దరు కూతుర్లు కుమారుడు ఉన్నారని సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గౌడ జన హక్కుల పోరాట సమితి క్యాలెండర్ ఆవిష్కరణ




**పాలకుర్తి ఫిబ్రవరి 19 ( ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లోకాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా బుధ వారం క్యాలెండర్ ను ఆవిష్కరించ డం జరిగింది. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు లు రాపాక సత్యనారా యణ, మోకు దెబ్బ రాష్ట్ర కార్యదర్శి నలమాస రమేష్ గౌడ్, పులి గణేష్ గౌడ్, మాజీ ఎంపీపీలు కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, గడ్డం యాక సోమయ్య, నారగోని ఎల్లయ్య, మోలుగురి యాకయ్య గౌడ్, కొడకండ్ల మార్కెట్ వైస్ చైర్మన్ ఈరెంటి సాయి కృష్ణ, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు జలగం కుమార్, నియోజకవర్గ యూత్ నాయకులు గోనె మహేందర్ రెడ్డి, మైనార్టీ మండల నాయకులు ఎండి సలీం, పెదగొండ రమేష్,సంఘీ వెంకన్న యాదవ్, పెనుగొండ రమేష్, కమ్మగాని పరమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నారం షరీఫ్ దర్గా తలనీలాల అక్రమాలపై హైదరాబాద్ వక్ఫ్ బోర్డు సిఈఓ కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు



**పర్వతగిరి,ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి ):** పర్వతగిరి మండల లోని అన్నారం షరీఫ్ దర్గా తల వెంట్రుకలను రెండు సంవత్సరాల నుండి టెండర్ లేకుండా పొగుచేసి చాటుగా ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకుని వక్ఫ్ బోర్డు కు 50లక్షలు నష్టం చేసినా వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు అన్నార షరీఫ్ గ్రామానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచ్ జడల కృష్ణ, మాజీ ఎంపీటీసీ లునావత్ బిక్ష నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందులో వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్, సుబ్బా రావు, ఇదే గ్రామానికి చెందిన కళ్యాణకట్ట ( మంగలి )వ్యక్తి కి వాటాలు ఉన్నాయని, వీరిపై చర్యలు తీసు కొని తల వెంట్రుకలను రికవరీ చేయాలని కోరి నట్లు తెలిపారు. ఈ విషయంలో వక్ఫ్ బోర్డు సీఈఓ మహమ్మద్ అసదుల్లా సానుకూలంగా స్పందిస్తూ అన్నారం దర్గా తలనీలాల ను బోర్డు అనుమతి లేకుండా అమ్ముకున్న విషయం తెలంగాణ ప్రభుత్వం నుండి విచారణ చేయా ల్సిందిగా మాకు ఆదేశాలు వచ్చాయిని, వక్ఫ్ బోర్డు ఇన్స్పె క్టర్, సూపరింటెండెంట్ లను సస్పెండ్ చేస్తాంమని, తల వెంట్రుకలు కొన్నవారి పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాంమని, తల వెంట్రుక లు రికవరీ చేసి బహిరంగ వేలంలలో అమ్ముతామని సీఈఓ చెప్పినట్లు జడల కృష్ణ, లూనావత్ బిక్ష నాయక్ తెలిపారు.



## భూపాలపల్లిలో దారుణ హత్య

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి,ఫిబ్రవరి 19.** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్ర ంలో బుధవారం రాత్రి 15వ వార్డు కౌన్సి లర్ భర్త నాగవెల్లి రాజలింగమూర్తి దారు ణ హత్యకు గురయ్యారు. గుర్తు తెలియని వ్యక్తులు పట్టణంలోని రెడ్డి కాలనీలో అదు ను చూసి కత్తులతో విచక్ష ణారహితంగా పొడవడంతో రాజలింగ మూర్తి కుప్పకూ లిపోయాడు. కొద్దిసేపు మృత్యువుతో పో రాడి తనువు చాలించా డు. ఈ విషయం తెలిసిన వెంటనే పోలీసు లు సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నా రు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఆరోగ్యం సహకరించట్లేదని సింగరేణి ఉద్యోగి మృతి



**గణపురం ప్రజాజ్యోతి ఫిబ్రవరి 19** ఉద్యోగం చేయడానికి ఆరోగ్యం సహకరించట్లేదని సింగరేణి ఉద్యోగి ఆత్మ హత్యకు పాల్పడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. ఎస్సై వివరాల మేరకు. .రామప్ప కాలనీ కి చెందిన గసిగంటి తిరుపతి అనే సింగరేణి ఉద్యోగి లో తన భర్త తన సింగరేణి ఉద్యోగానికి మెడికల్ అన్ ఫిట్ కాగా తన చిన్న కొడుకు గసిగంటి తిరుపతి కి డిపెండెంట్ ప్రకారం సింగరేణి లో ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం తన చిన్న కొడుకు 8 ఇన్ క్లైన్ నందు జనరల్ మజ్దూర్ గా పని చేస్తూ, రామ ప్ప కాలనీ లో నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో పలుమార్లు సింగరేణి ఉద్యో గం చేయడానికి అనారోగ్య కారణాల వల్ల తన శరీరం సహకరించట్లేదని తన మభార్య మౌనిక తో చెప్పేవాడు మంగళవారం రాత్రి తన కోడలు పడుకున్న తరు వాత తిరుపతి అనారోగ్య కారణాల వల్ల తన శరీరం సహకరించట్లేదని జీవితం మీద విరక్తి చెంది క్షణికావేశం లో తన ఇంట్లో ఉన్న బెడ్ రూమ్ లోని ఫ్యాన్ కి లుంగీ తో ఉరి వేసుకొని మరణించినట్లు తెలిపారు.. మృతుడి తల్లి ఇచ్చిన దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

## ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి వేడుకలు



**కొడకండ్ల /జనగామ, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి) :** చత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి సందర్భంగా బుధవారం మండలంలోని రామవరం గ్రామంలో ఆరె సంక్షేమ సంఘం అధ్యక్షుడు కొడగాని నవీన్ ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని చౌరస్తాలో చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. చత్రపతి శివాజీ వీరత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారుడు రామోజీ, ప్రధాన కార్యదర్శి సోమరాములు, సత్తయ్య, శ్రీనివాస్, సురేష్, నరసింహాస్వామి, మల్లయ్య, పూర్ణచందర్, మహేష్, సునీల్, ఉదయ్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు డ్రైవర్ల పై కేసు నమోదు




**వర్ధన్నపేట ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి ):** వర్ధన్నపేట మండలం రాందాన్ తండా శివారులో ఆకేరు వాగు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకోగా అక్కడ ఏడు ట్రాక్టర్లతో ఇసుక తవ్వి అట్టి ట్రాక్టర్లలో నింపుతుండగా వర్ధన్నపేట పోలీసు వారు అక్కడికి వెళ్లి ట్రాక్టర్ల పై మరియు ట్రాక్టర్ల డ్రైవర్ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నారు. మరియు ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వర్ధన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బి చందర్, ఎస్సై రాజు హెచ్చరించడం జరిగింది..

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ గర్ల్స్ బాయ్స్ కబడ్డీ క్యాంపు ముగింపు..



**వర్ధన్నపేట, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
మండల హెడ్ క్వాటర్ నందు వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు,వర్ధన్నపేట జోన్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ సాబీర్ అలీ,వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైసింగ్ సెక్రటరీ,వర్ధన్నపేట జోన్ కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వర్ధన్నపేట మండల్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు నాగేల్లి రవీందర్ ఆధ్వర్యంలో 38వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ గర్ల్స్ బాయ్స్ కబడ్డీ క్యాంపు ను నిర్వహించడం జరిగింధి. ఈ క్యాంపు ముగింపు కార్యక్రమనికి ముఖ్య అతిదులుగా విచ్చేసి నటువంటి పెద్దలు కీ.శే.డాక్టర్ వంగల రవీందర్ రెడ్డి సతీమణి వంగల శోభారాణి వంగల రాజా మమతా క్యాంపు ను సందర్శించడం జరిగింది. శోభారాణి మాట్లాడుతూ..ఇలాంటి క్యాంపులను సద్వినియోగం చేసుకొని క్రీడా నైపుణ్యాన్ని పెంపోందించుకోవాలని కలసి కట్టుగా జట్టు విజయాలు సాధించాలని అన్నారు.క్యాంపు ను నిర్వహించిన మహమ్మద్ సాబీర్ అలీని,నాగేల్లి రవీందర్ ని ప్రత్యేకముగా అభినందించారు.రాయపర్తి మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు మచ్చ కుమారస్వామి,హాసన్ ,నిరంజన్,శ్రీకాంత్,అరుణా,ఆరెల్లిసతీష్,ఆరెల్లి నాగార్జున,పృధ్వి,పండు, హరీష్, పాల్గొన్నారు

## చిన్ననాటి స్నేహితుని పరామర్శించిన బాల్యమిత్రులు



**మహాముత్తారం, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
మండలంలోని మాదారం గ్రామానికి చెందిన పంతకాని సూర్యనారాయణ (విలేకరి) కు ఇటీవల యాక్సిడెంట్ లో కాలు విరిగి బెడ్ రెస్ట్ లో ఉండగా అతని బాల్య మిత్రులు బుధవారం పరామర్శించారు.కష్టసుఖాల్లో అండగా ఉంటామని నువ్వు ఏ విషయంలోనూ అధైర్య పడవద్దని మిత్రునికి సూచించారు. జడ్పిహెచ్ ఎస్ గంగారంలో చదివిన చిన్ననాటి మిత్రులందరు పాల్గొనడం జరిగింది.

## నీరు లేక వేసిన పంట ఎండిపోతుంటే రైతన్న ఆవేదన..

**-బావుల్లో అడుగంటిన జలాలు**

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**



స ధర్మసాగర్ దేవాదుల ప్రాజెక్టు కింద ఉన్నటువంటి నార్త్ కెనాల్ నీళ్లు మాణిక్యపూర్ గ్రామ శివారు నుండి కాట్రపల్లి వరకు వెళ్లిన దాఖలు లేవు.. వాటర్ వస్తాయి పంటలు పండుతాయి అని అనుకోని రైతులు కెనాల్ కు భూములు ఇస్తే ఇంతవరకు చివరి ఆయకట్టు వరకు నీళ్లు రాలేదు...రెవిన్యూ డిపార్ట్మెంట్ నుండి ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కు కొంతమంది ఉద్యోగులను నియమించడం జరిగింది వారు ఉన్నప్పటికీ కూడా వాటర్ ఎండింగ్ పాయింట్ వరకు వెళ్లకపోవడం చాలా దురదృష్టకరం .మొత్తం నార్త్ కెనాల్ ధర్మసాగర్ బండు నుండి నుండి 23 కిలోమీటర్ వరకు నార్త్ కెనాల్ 18 వరకు లైనింగ్ కంప్లీట్ అయింది..కానీ ఇంతవరకు వాటర్ చివరి వరకు వెళ్లకపోవడం చాలా దురదృష్టకరం ..ఇకనైనా అధికారులు దృష్టి సారించి ఎండింగ్ పాయింట్ వరకు నీళ్లు వచ్చే విధంగా చూడాలని రైతులం డిమాండ్ చేశారు. అదేవిధంగా బావుల్లో నీళ్లు తగ్గిపోవడంతో రైతులు ఎండాకాలం రాకముందే ఇబ్బందికి గురవుతున్నారన్నారు. ప్రభుత్వం ఎండిన పొలాలకు నష్టపరిహారం చెల్లించాలని రైతు డిమాండ్ చేస్తున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుల మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం



**టేకుమట్ల ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొలుగూరి అనిల్ మాట్లాడుతు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్ బుధవారం మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం.నాయకుడిని నిలబెట్టి గెలిపిచ్చేసత్తాఉన్నా నాయకుడు సతీష్.గెలిచిన నాయకుడి గొడుగు కింద బ్రతికే నాయకులుమీరు.మీ నాయకుడుఎమ్మెల్యే కావడం కోసం పాదయాత్ర చేస్తే 780 కిలోమీటర్ల పాదయాత్ర చేసింది సతీష్.రైతు దీక్షభూపాలపల్లిలో చేస్తేపోలీసులతో దెబ్బలు తిన్నది మా నాయకుడు సతీష్ జిల్లా అధ్యక్షురాలుని అమ్మా అని సంబోధిస్తే అపార్థం చేసుకున్న సన్నాసులనుమిమ్మల్ని చూస్తున్నాం .ఆడవాళ్లను అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయడం అక్రమకేసు లుపెట ంచడం మీకే సాధ్యం. సైకిల్ టైర్లు పంచార్అతుకున్నోల్లు కోటిరూ పాయలబిల్డింగ్ కట్టుకోవచ్చు కారు లో తిరుగుచు కానీ మా నాయకుడు కార్లో తిరుగ వద్దా.మంచి ర్యాల మంద మత్రిలో మహిళా సంఘాల డబ్బులు చీటింగ్ చేసి వచ్చి డబల్ బెడ్ రూము లు లబ్ధిదారులకు ఇప్పిస్తానని ఇంటికి లక్ష రూపాయలు తిన్న దొంగనా మా నాయకుని గురించ మాట్లాడేది.ప్ర జల కష్టాలు తీర్చడానికి ప్రజల పక్షాన ప్రభుత్వ పథకాలుఅందుకొనున్న లబ్ధిదారులకు ఎమ్మెల్యే కి ప్రభుత్వా నికి వారధిగా ఉన్నమా నాయకుడు సతీష్ ను అడ్డుకోవడం మీ తరం కాదన్నారు.కాంగ్రెస్ పార్టీతో రాజ కీయ ఓనమాలు నేర్చుకొని కాంగ్రెస్ పార్టీ నీ నియోజకవర్గంలో లేకుండా చేద్దామని చూసిన మీలాంటివారికి నిటా రుగా నిలబడి మాలాంటి ఎంతో మంది యువకులను ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకులుగాతీర్చిది ద్దిన నాయకుడు కోటగిరి సతీష్ గౌడ్ అని అన్నారు .మీ నాయకుడు టికెట్ ఇచ్చిగెలిపించినకాంగ్రెస్ పార్టీకి నమ్ముకున్న కార్యకర్తలకు ద్రోహం చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరినారు.ఒక పార్టీలో పని చేసేటప్పుడు.పార్టీకి ఒక నిబద్ధతతో పనిచేసి మీ పార్టీ విలువ మీ నాయకుని విలువపెంచండి. అంతేకానీ అక్కంకురాని చిల్లర మల్లరవి మర్శలు చేస్తే ఖబర్దార్ అని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొలుగూ రి అనిల్ హెచ్చరించారు. యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి వైనాల యశ్వంత్, బోనాగిరితి రుపతి ,జం గిటి రాజు, కుంద నపల్లి ం క్రాంతి,రామ ధనుష్,మండల పవన్,మెరుగు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్ధృతంగా పోస్టు కార్డు ఉద్యమం

**గార్ల, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వెంటనే అమలు చేయాలని కోరుతూ గార్ల మండల కేంద్రంలో బుధవారం పోస్టు కార్డు ఉద్యమం చేపట్టారు.తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వెంటనే అమలు చేయాలని కోరుతూ మండల కేంద్రంలో మంగళవారం పోస్టు కార్డు ఉద్యమం చేపట్టారు.గార్ల మండల ఉద్యమకారులు, తెలంగాణ ఉద్యమకారుల రాష్ట అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు గార్ల మండల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు షేక్ జాని అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉద్యమకారుల పోరం కన్వీనర్ కొమర్రాజు జగదీష్ మాట్లాడుతూ రాష్ట్ర తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఈనెల 18 నుండి తలపెట్టిన పోస్ట్ కార్డుల ఉద్యమంలో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు.తెలంగాణ ఉద్యమకారుల పోస్ట్ కార్డు ఉద్యమం గార్ల మండలంలోని పోస్ట్ ఆఫీస్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ద్వారా ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మండల అధ్యక్షుడు షేక్ జానీ ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులక 250 గజాల ఇట్టి స్థలం,ఇంటి నిర్మాణానికి అయ్యే ఖర్చు పెన్షన్ 25000 రూపాయలు గుర్తింపు



కార్డులు బస్ పాస్,రైల్ పాసు, హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు సక్రు, శివాజీ,సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి నాగ చారి, రవి, సురేందర్, రుక్మారావు, సునీత, మల్లి బాబు,యాకూబ్ పాషా, శీను తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ లో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**డోర్నకల్ ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
భారతమాత ముద్దుబిడ్డ ధైర్యానికి దేశ భక్తికి ధీరత్వానికీ దైవభక్తికి మారుపేరు చత్రపతి శివాజీ ఆని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యుడు లకాన్ లక్ష్మీనారాయణవ్యాస్ అన్నారు. డోర్నకల్ మండల కేంద్రంలోని బుధవారం చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా అతని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బైక్ ర్యాలీతో పురవీధులలో శివాజీ మహారాజ్ కి జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వ్యాస్ లక్ష్మీనారాయణ, బిజెపి మండల అధ్యక్షుడు గణేష్ నాయక్ మాట్లాడుతూ శివాజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత జీవించాలని సంఘములో సమాజంలో రుగ్మతలను రూపుమాపాలని కోరినారు .ముస్లిం రాజ పరిపాలనలో హిందువుల పట్ల నిరంకుశంగా మత మార్పిడి కొనసాగుతున్న సందర్భంగా హిందూ సామ్రాజ్య విస్తరణపై ఛత్రపతి శివాజీ చూపిన చోరువతో నేటి దేశం హిందూ దేశంగా కొనసాగుతుం దన్నారు. తన తల్లి జీజీయ బాయి స్ఫూర్తితో హిందువుల ఐక్యత, విస్తరణ కోసం బీకర మైన యుద్ధాలు చేసి ముస్లింల రాజుల నుంచి హిందు వులను కాపాడిన ఘనత శివాజీదే అన్నారు. ప్రస్తుతం దేశంలో ఉగ్రవాదం పెరిగిపోవడానికి దేశంలోని రాజకీయ పార్టీలలో ఐక్యత లేకపోవడమేనన్నారు. హిందూవులు శాంతి కాముకులని, శాంతి, సహనంతో ఉండటంతోనే పరా యి దేశస్థులు పెట్రేగిపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో, పట్టణ అధ్యక్షుడు దేవా నాయక్, మైనార్టీ జిల్లా మోర్చా అధ్యక్షుడు రహీం, బిజెపి జిల్లా కౌన్సిల్ రాయల రాంబాబు, బిసి మండల మోర్చా అధ్యక్షుడు కొడవండ్ల వెంకన్న, కార్యదర్శి పవన్ కళ్యాణ్, మండల బిజెపి సభ్యులు గుండ వెంకన్న, పంగ నగేష్, బండ్ల విజయ్, హర్షవర్ధన్, రవి, నాయక్, టీస్టాల్ ఉపేందర్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**శాయంపేట ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై పరమేష్ అన్నారు. బుధవారం మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలో పోలీస్ జాగృతి కళాబృందం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు సైబర్ క్రైమ్స్, డ్రగ్స్,రోడ్డు యాక్సిడెంట్స్, పై అవగాహన కల్పించారు. సైబర్ నేరస్థల నుండి ఎవరైనా మోసపోయినచో వెంటనే పోలీసులకు తెలియజేయాలి అన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిసగా కాకుండా తల్లిదండ్రులు వారిపై దృష్టి పెట్టాలన్నారు. ద్విచక్ర వాహనదారుడు వాహనాన్ని నడిపినప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అన్నారు. క్రైమ్స్ ను నిర్మూలించడానికి ప్రజల యొక్కసహకారం ఉండాలన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా కూడా 100 కు డయల్ చేసి పోలీసులకు తెలియజేయాలన్నారు.

## పేకాట రాయుళ్ళు అరెస్టు.

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామంలో మధ్యాహ్నం నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ తమ సిబ్బంది తో కలిసి కోతుల నడుమ రైతు వేదిక దగ్గరలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారంతో అక్కడికి వెళ్ళగా అక్కడ ఏడుగురు పేకాట ఆడుతూ కనిపించారు.అందులో ఆరుగురు వ్యక్తుల పట్టుకున్నారు. మరోక వ్యక్తి పరారీలో ఉన్నాడు.పట్టుబడిన వ్యక్తులు 1) సల్ల రాజు , ఐలయ్య తోకలపల్లి 2) పంద్రాలబిక్ష పతి రాజయ్య హుజురాబాద్ 3). బండ రాజయ్య రాజవీరు హుజు రాబాద్ 4). పల్లెబోయిన రవి మల్లయ్య కోతుల నడుమ 5). కాశరాజు కుమారస్వామి కోతుల నడుమ6) కొమ్మ రాజు మల్లయ్య వెంకటయ్య వీరు ఆరుగురు వీరి వద్ద నుండి 3070 రూపాయల నగదు,3 సెల్ ఫోన్లు, 1 ఆటో,2 టూ వీలర్స్,పేక ముక్కలు. స్వాధీనపరచుకోనైనది మరోక వ్యక్తి అక్కడి నుండి పారిపోయినాడు. అతని వివరాలు తెలుసుకోగా అతని పేరు 7)శ్యామ్ హుజురాబాద్ అని3 తెలిసినది,ఇట్టి దాడిలో ఎల్కతుర్తి ఎస్ఐ ఏ ప్రవీణ్ కుమార్ మరియు ప్రొబేషనరీ ఎస్ఐ గోవర్ధన్, హెడ్ కానిస్టేబుల్ విటల్ రావు,పీసీ భాస్కర్ రెడ్డి,మరియు హెచ్ జి వీరస్వామి,పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**ఆత్మకూరు, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):** ఉపాధి హామీ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ ప్రోగ్రాం అధికారి డి. రాజిరెడ్డి తెలిపారు. బుధవారం ఆత్మకూరు మండలం కామారం గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ పథకంలో భాగంగా జరుగుతున్న ఫారం పాండ్, పశువుల పాక, నర్సరీ మరియు మునగ తోట వంటి పనులను అడిషనల్ ప్రోగ్రాం అధికారి డి. రాజిరెడ్డి తనిఖీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా ఫారం పాండ్ లో పనిచేస్తున్న కూలీలతో మాట్లాడుతూ.. పని ప్రదేశంలో మంచినీళ్లు, నీడ ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే పని జరుగుతున్న అన్ని గ్రామాలలో మంచినీళ్లు, నీడ ఏర్పాటు చేయాలన్నారు, తదుపరి మస్టర్ తనిఖీ చేసి ప్రతి రోజు ఇచ్చిన కొలతల ప్రకారం పని చేస్తే 300 రూపాయలు ప్రతి రోజు వేతన రూపంలో తీసుకుననే అవకాశం ఉందని వేతన దారులకు తెలియ జేయడం జరిగింది. అలాగే రైతులందరూ కూడా ఉపాధి హామీ లో ఉచితంగా ఫారంపాండ్, పశువుల పాక, ఫార్మేషన్ రోడ్డు మరియు పండ్ల తోటలు వంటి మొదలైన పనులు చేసుకునే అవకాశం ఉందని ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఈసి రాము, పంచాయతి సెక్రటరీ లావణ్య, ఎఫ్ఏ సుధాకర్, రైతులు మరియు కూలీలు పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



**ఆత్మకూరు, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలను మండలంలోని కటాక్షపూర్ గ్రామంలో ఆరె కులస్తులు ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చత్రపతి శివాజీ భారతదేశాన మరఠ సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మొఘల్ సామ్రాజ్యాన్ని, ఎదిరించి మరాఠ వీరుడు గా పేరుగాంచి, స్త్రీ ని గౌరవించి హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన ధీరుడని కొనియాడారు. యువత శివాజీ ఆశయాలను కొనసాగించాలని అన్నారు. కార్యక్రమంలో కుడుతల రమేష్, సురవు యువరాజు, తిప్పారాపు కిషన్ రావు, ఇరువల యుగేందర్, వజ్జిరి చందు, బాసిడి తిరుపతి, సురవు రాజన్న, వజ్జిరి నాగరాజు, నేపాల్ పాల్గొన్నారు.

## పోలీసులంటే..! ప్రజలకు భద్రతాభావాన్ని కల్పించండి..!

**- వరంగల్ సిపి అంబర్ కిషోర్ ఝూ పిలుపు**

**- కమలాపూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కోత్వాల్**



**కమలాపూం ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** పోలీసులంటే..! ప్రజలకు భద్రతాభావంతో ఏ కష్టం వచ్చినా పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కేలా.. పోలీసులు వ్యవహరించాలని, నేరస్తుల పట్ల, శాంతి భద్రతలను చిన్నాభిన్నం చేసే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ.. సమాజంలో సేవా కార్యక్రమాల్లో ముందుంటు.. పోలీసులు తమ విధులను గర్వంగా నిర్వర్తించాలని వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝూ సూచించారు. బుధవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి పలు విషయాలను సిఐ హరికృష్ణ ను అడిగి తెలుసుకున్నా రు. పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతిన పెండింగ్ కేసులను పరిష్కరించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశీలించి సిఐ హరికృష్ణ ను అభినందించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సౌకర్యాలు కల్పించడం పట్ల సంతృప్తి చెందారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ పద్ధతిని పాటించి ఫిర్యాదుదారు విషయంలో సంయమనంతో ఫిర్యాదును స్వీకరించి చట్టప్రకారం కేసులను ఎలాంటి పక్షపాతం లేకుండా నమోదు చేసి అవినీతి రహిత సమాజం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ సిఐ ఈ హరికృష్ణ, ఎస్సై వీరభద్రరావు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**- స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ సత్తా చాటాలి**

**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి**



**పాలకుర్తి ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి కార్యకర్తలకు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపీటీసీ క్లస్టర్, గ్రామాల ఇన్చార్జిలతో సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 14 నెలలోనే ప్రజాలకు ఆకర్షితమైన పథకాలను ప్రవేశపెట్టి ప్రజా ప్రభుత్వం అమలు చేసిందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సమస్యలను పరిష్కారం చేసేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అర్హులైన రైతులందరికీ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి దేశానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆదర్శంగా నిలిచింద న్నారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కింద న్నారు. గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వినియోగం, 500 కే సబ్సిడీ గ్యాస్ తోపాటు రైతులకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి దక్కిందన్నారు. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నప్పటికీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలను చైతన్యం చేయాలని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు గ్రామస్థాయిలో ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలని, నాయకుల మధ్య విభేదాలను విలనాడినప్పుడే ప్రజల్లో నాయకులపై నమ్మకం కలుగుతుందని తెలిపారు. గ్రామాల ఇన్చార్జులుగా నియమించిన వ్యక్తులకు పార్టీ పటిష్టత కోసం బాధ్యత పెరిగిందని అన్నారు. గ్రామాల్లో కార్యకర్తలు అందరిని సమన్వయం చేయాలని తెలిపారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విజయం సాధించేందుకు ఇప్పటి నుండే ప్రణాళికను తయారు చేసుకోవాలని అన్నారు. ప్రజా ప్రభుత్వ పథకాలను గడపగడపకు తెలపాలని, ప్రజలతో మమేకం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ చిలివేరు కృష్ణమూర్తి, ఎంపీటీసీ క్లస్టర్, గ్రామాల ఇన్చార్జులు జలగం కుమార్, నలమాస రమేష్ గౌడ్, లోనే శ్రీనివాస్, గడ్డం యాక సోమయ్య, భూమా రంగయ్య పాల్గొన్నారు.

## ఘనంగా చత్రపతి శివాజీ 395 వ జయంతి వేడుకలు



**శాయంపేట ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** చత్రపతి శివాజీ 395వ, జయంతి వేడుకలను శాయంపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆరే సంఘం మండల అధ్యక్షులు దోర్నాల రాజు శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. అనంతరం రాజు మాట్లాడుతూ భారతదేశ మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి మొఘల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన మరాఠా వీరుడు శివాజీ అని కొనియాడారు. స్త్రీని గౌరవించి హిందూ ధర్మానికి వన్నె తెచ్చిన వీరుడు అని అన్నారు. భరతమాత ముద్దుబిడ్డ అని కీర్తించారు. ఆయన సేవలను కొనసాగించాలని కోరారు. ఆయన గొప్ప ధైర్యవ ంతుడని అన్నారు. కార్యక్రమంలో ఆరే సంఘం గౌరవ అధ్యక్షులు ఇటుకల పాపారావు, ఆరే సంఘం ఉపాధ్యక్షులు మోకి డే మహేందర్, గ్రామాల అధ్యక్షు లు రాజేశ్వరరావు, రాజు, రవీందర్, కిషన్, రాజేం దర్, శ్రీనివాస్, బాబురావు, మల్లయ్య, నరసింగ రావు, కిషన్ రావు తదితరు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు

# వంద శాతం ఉత్తీర్ణత లక్ష్యం.

**- జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో జిల్లా అధికారులు ఆకస్మికంగా పరిశీలించిన**






**నర్సంపేటఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే ప్రధాన స్థానంలో ఉండే విధంగా విద్య శాఖ ద్వారా ప్రణాళికలు అమలు చేయడం జరుగుతున్న వి. పదవ తరగతి విద్యార్థులకు బోర్డు పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి పై దృష్టి సారించి వారు ఉన్నత మార్కులు సాధించే దిశగా సన్నాహాలు చేయాలని ఇప్పటికే పాఠశాల యాజమాన్యాలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదచే ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి నెక్కొండ జడ్. పి. హెచ్. ఎస్ పాఠశాలను, జిల్లా రెవెన్యూ అధికారి ఖిలా వరంగల్ లోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ పాఠశాలను, జిల్లా అధికారులు జిల్లాలోని 125 ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మికంగా సందర్శించి పదవ తరగతి ప్రత్యేక క్లాసులో నిర్వహణ, సాయంత్రం విద్యార్థులకు అందిస్తున్న స్నాక్స్ ను, అభ్యస దీపిక బోధన పరిశీలించి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంచేలా ప్రోత్సహిం చారు. ఆకస్మిక సందర్శనలో ప్రత్యేక తరగతుల నిర్వహణ, లోతుపాట్లపై నివేదిక మేరకు ప్రత్యేక తరగతులు నిర్వహించని, స్నాక్స్ అందించని పాఠశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా 125 పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు సూచనలు ఇస్తూ వారి అనుమానాలను నివృత్తి చేస్తూ చదువులో ముందుండేలా ప్రోత్సహిస్తున్నారు రోజువారీగా ఒక్కో సబ్జెక్ట్ పై స్లిప్ టెస్ట్ నిర్వహించడం జరుగుతోంది.



## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు,



**శాయంపేట ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో ఆరే సంక్షేమ సంఘం అధ్యక్షులు గుజ్జుల రాజు ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలను పురస్కరించుకొని శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివాజీ ఆశయాలను కొనసాగించాలని, శివాజీ మహారాజ్ ఒక గొప్ప ప్రజా నాయకుడిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుండెకారి శ్రీనివాస్, వజీర్ శంకర్రావు, లడే రాజు కుమార్, గుండెకారి రాజేందర్, గుజ్జుల రవీందర్ జీ, తుమ్మలపల్లి గోపాల్ రావు, మోతయ్య, నగేష్, మురాల కిషన్ రావు, రాయరాకుల మొగిలి, కుడుతాల రాజేందర్, నిరంజన్ రావు, భాస్కర్, మహేందర్, రాజేశ్వర్ రావు, ప్రశాంత్, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేటలో ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఎన్నికల ప్రచారం.



**నర్సంపేట ఫిబ్రవరి 19(ప్రజాజ్యోతి):** నల్గొండ- వరంగల్- ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీగా అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి కి మీ అమూల్యమైన ఓటు మొదటి (1) ప్రాధాన్యత కి వేసి గెలిపించలని ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్సంపేట పట్టణం లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొనీ ఉపాధ్యాయ ఓటర్లను కలిసి ఓటుని అభ్యర్థించారు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయునిగా పనిచేసిన అనుభవం ఉంది, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి శాసనమండిలో మాట్లాడినాను. మార్చి 30,2019 నుండి నేటి వరకు నేను ఎమ్మెల్సీ గా ఉన్నాను. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి, ఉపాధ్యాయుల సమస్యలను అర్థం చేసుకొని ప్రైవేట్ ఉద్యోగులకు హెల్త్ కార్డ్, రిటైర్మెంట్ తరువాత ప్రభుత్వ నుండి సహాకారం ఉండాలి అని నా ఆలోచన ఆ విధంగా చట్ట సభలో మాట్లాడతా. కరోనా టైం లో కూడా ప్రైవేట్ ఉద్యోగులకు ఆర్థిక సహాయం కోసం మాట్లాడిన ఇప్పించ. సమష్టి ప్రయోజనం కోసం నేను ముందు ఉంట. నిమ్స్ ఆస్పత్రిలో బాధితులకు కోటి 20లక్షల ఎల్ ఓ సి ఇప్పించంరాను. ప్రజా ప్రతినిధులు ఎవరు కూడా ప్రజలను దోచుకోవద్దు అనుకునే నేను నేను చేసిన పని నా గెలుపు కోసం పనిచేస్తుంది. ప్రవేట్ ఉద్యోగులు కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటుకు ప్రయత్నం చేస్తాను. మీ మనసులో ఉన్న కోరికను శాసన మండలి లో మీ గొంతు నా గొంతుగా వినిపిస్తా. నాకు ఇచ్చిన సిడిఎఫ్ నిధులను ప్రభుత్వ పాఠశాలకు, కళాశాలకు మాత్రమే ఇచ్చాను. నా గెలుపు కోసం మీరు ప్రయత్నం చెయ్యండి, మీ హక్కుల కోసం శాసనమండలిలో నేను మాట్లాడతా, రేపు జరగబోయే ఎలక్షన్లో సీరియల్ నెం 4 లో ప్రాధాన్యత (1)లో ఓటు వేసి నాకు ఓటు వేయాలని అభ్యర్థించారు. 24

## వర్ధన్నపేట నియోజకవర్గంలో అత్యధికంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు



**వర్ధన్నపేట ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి ):** వరంగల్ పార్లమెంటు తెలుగుదేశం పార్టీ, తెలుగింటి ఆడపడుచు, రుద్రమదేవి పట్టుదల, సమ్మక్క సారలమ్మల స్ఫూర్తి కలిగిన వీర వనిత ధైర్యశాలి, అక్క అని పిలుపుతో నేనున్నానని ధైర్యం కల్పించే స్నేహ ప్రేమ అభిమానాలు కలిగిన చాడా మరియ (సురేఖ) కి వర్దన్నపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అత్యధిక సభ్యత్వలు నమోదు చేయడం ద్వారా తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు బక్కిని నరసింహులు ,పొలిటి బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్ ,తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి, భూపాల్ రెడ్డి, జాతీయ క్రమశిక్షణ కమిటీ నాయకులు, బంటు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ నాయకుల అజ్మీర్ రాజు నాయక్ జి వి నాయుడు చేతులమీదుగా ఎన్టీఆర్ భవన్లో చాడ మరియా (సురేఖ ) కి సన్మానం చేయడం జరిగింది...

## మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రవీందర్



**కమలాపూర్ ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి ):** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో బుధవారం కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు కాంగ్రెస్, పేదల కోసం కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ కరీంనగర్, అదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్ మాట్లాడుతూ.. రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగాలంటే విద్యావంతుల పాత్ర వారి కృషి ఎంతో గొప్పదని, ప్రభుత్వం సబ్బండ వర్గాలకు న్యాయం చేసేలా పనిచేయాలంటే విద్యావంతుల పాత్ర ఎంతో అవసరమని అందుకోసమే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని అధిక సంఖ్యలో గెలిపించి ప్రజా పాలన దిశగా తెలంగాణలో పట్టభద్రులు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కమలాపూర్ మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ పట్టభద్రుల ఓటర్లను కలిసి నిరుద్యోగుల కోసం, విద్యార్థుల కోసం, పట్టభద్రుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి సంక్షేమ పథకాలను తీసుకువస్తుందో వివరించారు. నరేందర్ రెడ్డిని పెద్ద ఎత్తున గెలిపించాలని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీ అందించాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత విష్ణు దాసు వంశీధర్ రావు నాయకులు శనిగరపు రమేష్, పుల్ల సుభాష్ చంద్రబోస్, సునీల్, సుభాష్, రాజేష్, దినేష్ పాల్గొన్నారు. 80

## ఆయిల్ ఫామ్ రైతులకు అవగాహన సదస్సు

**హాజరైన ఆర్టికల్చర్ మరియు కెన్ బయోసైన్స్ ప్రతినిధులు పలు విషయాలపై అవగాహన పొందిన మంగపేట రైతులు**



**మంగపేట పిబ్రవరి19 (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని రైతువేదికలో హార్టికల్చర్ మరియు కెన్ బయోసైన్స్ కంపెనీ ప్రతినిధులచే మండలంలోని పామాయిల్ రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా హార్టికల్చర్ అధికారుల్ని కొప్పిరి లావణ్య హాజరువగా మండలంలోని పామాయిల్ రైతులు అధిక సంఖ్యలో సమావేశానికి హాజరయ్యారు ఆర్థికల్చర్ అధికారుల్ని లావణ్య మాట్లాడుతూ రైతులు మొక్కకి కావలసిన పోషకాలు అందించడంతోపాటు సరిపడినంత నీరు అందించాలన్నారు. మంగపేట లో రైతులు పామ్ ఆయిల్ సాగు వైపు అదుగులేయడం అభినందనీయమని అధిక శ్రమ, అధిక పెట్టుబడి,ఎక్కువ మంది లేబర్ తో పనిలేని క్రాప్ పామాయిల్ అన్నారు. ప్రభుత్వం సబ్సిడీ అందిస్తున్నందున సద్వినియోగ పర్చుకొవలన్నారు. కంపెనీ ప్రతినిధి ఏరియా ఇంచార్జి శివకృష్ణ మాట్లాడుతూ వస్తున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని సాగులో పాటించవలసిన మెలకువలను తెలిపారు .మూడు సంవత్సరాలు నిండిన తోటలో వివల్స్ వదలాల్సి ఉండగా ఉష్ణోగ్రత అధికంగా ఉన్నందున జూన్ నాటికి సమయం పొడిగించడం జరుగుతుందని రైతులకు వివరించారు. అనంతరం మండలంలోని కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని త్వరలోనే వెల్లడిస్తామన్నారు. భవిష్యత్తులో ఎక్కువ ప్లాంటేషన్ జరిగితే మరిన్ని కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కూడా అవకాశం ఉందన్నారు. రైతులు పండించిన పామాయిల్ గెలలను ఒక్కటి కూడా వదలకుండా ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధరకు కె ఎన్ బయోసైన్స్ ధ్వారా తామే కొనుగోలు చేస్తామని రైతులకు భరోసాని ఇచ్చారు. రైతులు పండించిన పంటను కేవలం కొనుగోలు కేంద్రం వరకు తరలిస్తే సరిపోతుందన్నారు. త్వరలో ములుగు జిల్లాలోనే ఫ్యాక్టరీ ఏర్పాటు కానుందన్నారు ఆయిల్ ఫామ్ రైతుకు మంచి లాభదాయకమైన పంటని మరింత మంది రైతులు ఈ దిశగా పయణించాలని కోరారు. కంపెనీ ప్రతినిధి మాట్లాడుతూ ముందస్తుగా వచ్చిన గెలలను తొలగించడం ధ్వారా మొక్క ఎదుగుదల ఉంటుందన్నారు అనంతరం వచ్చే గెలలో ఆయిల్ శాతం ఉంటుందని ముందస్తు గెలలను తొలగించి రైతులు పంట దిగుబడిని అధికం చేసుకునేలా ఆలోచించాలన్నారు కొందరు రైతులు తమ అనుమానాలపై సమాధానం రావడంతో ఈ విధంగా సమావేశం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని పలు ప్రశ్నలకు సమాధానం లభించిందని సంతృప్తి వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు సాంబశివ రావు,అఖిల్, వ్యవసాయ విస్తరణ అధికారి గాయత్రి రైతులు పాల్గొన్నారు. తంత

## కంప్యూటర్ ఆపరేటర్ జీతం పేరుతో లక్షల్లో డ్రా?

**విధి దీపాల పేరుతో ఒకే రోజు సుమారు రెండు లక్షలు డ్రా? కమలాపురం లో గత పంచాయతీ కార్యదర్శి నిర్వాహకం**





**మంగపేట, ఫిబ్రవరి 19(ప్రజా జ్యోతి ):** మంగపేట మండలం మండల ఆఫీస్ లో పనిచేస్తున్న ఒక కంప్యూటర్ ఆపరేటర్ పేరుమీద కమలాపురం పంచాయతీ నుండి కంప్యూటర్ ఆపరేటర్ జీతం పేరుతో గత సంవత్సరం డిసెంబర్ జనవరి జీతం పేరుతో 42,491 రూపాయలు, అదే రోజు 83657 రూపాయలను గత పంచాయతీ కార్యదర్శి డ్రా చేశారు. ఇంత పెద్ద మొత్తం లో డ్రా చేయడం ఏమిటి అని పలువురు ప్రశ్నిస్తున్నారు. మండలం లో పనిచేస్తున్న ఆపరేటర్ జీతం రోటషన్ పద్దతిలో మండలంలో ఉన్న గ్రామపంచాయతీలు వాళ్లకు జీతాలు ఇస్తుంటారు. ఇలా కేవలం ఒకే జీపీ నుండి ఒకే రోజు ఇంత పెద్దమొత్తములో జీతం పేరుతో డ్రా చేయడం పలు అనుమానాలకు తావిస్తుంది. వాళ్ళ జీతం పేరుతో ఒకే రోజు రెండుసార్లు డ్రా చేయడం ఏంటి అని పలువురు గుసగుసలడుతు న్నారు .విధి దీపాల పేరుతో ఒకే రోజు సుమారు రెండు లక్షలు డ్రా? అలాగే విడిదిపాల పేరుతో గత సంవత్సరం ఒకే రోజు 90,500రూపాయలు, 94,500రూపాయలు శ్రీ బాలాజీ సోలార్ ఇంజనీర్ పేరుతో ఒకటే బిల్ నెంబర్ ఒకటే కాని డేట్ మాత్రమే వేరుకేవలం వారం రోజుల వ్యవది లో రెండు సార్లు కొనుగోలు చేసినట్లు బిల్లులతో 1,85,000రూపా యలను గత పంచాయతీ కార్యదర్శి డ్రా చేశాడు. ఇలా బిల్ నెంబర్ ఒకటే వేసి కొనుగోలు డేట్ మాత్రమే వేరు వేసి డ్రా చేశారు. ఇది ఎలా సాధ్యం అని ప్రజలు అనుకొంటున్నారు. ఇది కాకా మళ్ళీ అదే సంవత్సరం కేవలం నెల వ్యవధిలోనే 85,500 విధి దీపాల పేరుతో కొనుగోలు చేశారు. కేవలం రెండు నెలల వ్యవధిలో సుమారు మూడు లక్షల రూపాయలు విధి లైట్లకోసం వెచ్చిస్తే గ్రామంలో విధి దీపాల కొరత ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. అని ప్రజలు చెప్పుకొంటు న్నారు. దీనిపై అధికారులు వెంటనే విచారణ జరిపించి ఆ నిధులు దుర్వినియోగం అయితే రికవరీ చేపించి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## బీఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతుంది



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):** బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ బుధవారం వరంగల్ నగరంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం భాజపా నాయకుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ప్రచారం కు పోతే అందరూ సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు. గతంలో విద్య వ్యవస్థలను కేసీఆర్ భ్రష్టు పట్టించారు. అదే తరహాలో కాంగ్రెస్ నడుస్తోంది. బిఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పడుతోందని అన్నారు. పార్లమెంట్ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు 3రెట్లు అధికంగా ఇవ్వాలి. కానీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నేషనల్ హై వే కోసం సేకరించే భూములను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి. కానీ కేంద్రం డబ్బులు చెల్లిస్తుంది. గ్రీన్ ఫిల్డ్ భూ సేకరణలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గ్రీన్ ఫిల్డ్ భూ నిర్వాసితులు తీవ్రంగా నష్టపోతున్నారు. గ్రీన్ ఫిల్డ్ హై వే పనులు వేగంగా జరుగుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. కేంద్రంపై బురద జల్లే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేస్తోంది. ప్రభుత్వనికి విజ్ఞప్తి చేస్తున్నాం.. సర్వే మళ్లీ చేయాలి.. లేదంటే రైతుల తరుపున ఉద్యమిస్తాం. రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డాడుతున్నారు.. రేవంత్ రెడ్డి కళ్లు తెరవండి. దేశ వ్యాప్తంగా కులగణణ చేసే పరిస్థితి లేదు. కులగణన కు భాజపా వ్యతిరేకం కాదు కానీ కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణనకు చట్టబద్ధత ఉందా. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, మాజీ పార్లమెంట్ సభ్యుడు సీతారాం నాయక్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, జిల్లా అధ్యక్షులు గంట రవి, సంతోష్ రెడ్డి, పూర్వ జిల్లా అధ్యక్షులు రావు పద్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కాళీ ప్రసాద్, వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్ షా, జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల కన్వీనర్ బైరి మురళీకృష్ణ మరియు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు తాళ్ల పెల్లి అర్జున్ గౌడ్, బోరిగం నాగరాజు, డివిజన్ అధ్యక్షులు, తదితర బిజెపి నాయకులు, రైతులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో ఎస్.ఆర్.ఎస్.పి.ఏ. ఈ తో కాలువలను పరిశీలించిన భిల్లా సుదీర్ రెడ్డి,ఈదులకంటి రవీందర్ రెడ్డి.



రాయపర్తి మండలం ఊకల్లు గ్రామంలోని నాగులకుంట లో నీళ్ల లేక పంటలు ఎండిపోయో పరిస్థితి నెలకొనడంతో ఎస్సారెస్పీ ఏఈ సాయి కిరణ్ తో కలిసి క్షేత్ర స్థాయిలో కాలువల వెంట నడిచి పరిస్థితులు గమనించి నాగులకుంట లోనికి నీరువచ్చేలా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఏ. ఈ.కి సూచనలు చేసినటీ.పీ.సీ.సీ మాజీ కార్యదర్శి భిల్లా సుధీర్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు. ఈదులకంటి రవీందర్ రెడ్డి. ఈ పరిశీలనలో బూడిద. రవీ, పాల శ్రీనివాస్, వల్లపు కుమార్, ముడికే శ్రీశైలం, కందుకూరి వెంకటయ్య, సంకినేని శ్రీను, కందుకూరి నర్సయ్య మరియు గ్రామస్తులు ఉన్నారు. త

# ఎల్కతుర్తి లో ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు.

**ముఖ్య అతిధిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి**
**ఆరె కుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సుకినే సంతాజి**

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి)**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఆరెకుల ఆరాధ్య దైవ సమానులు మహారాష్ట్ర కుంబి కులంలో జన్మించి స్వసక్తితో మారాట సామ్రాజ్యం స్థాపించి దేశంలోని బహుజనులకు చీకటి బతుకుల్లో వెలుగులు నింపిన వ్యక్తి చత్రపతి శివాజీ మహారాజ్ మండల కేంద్రంలోని ఆరెకులస్తుల మండల అధ్యక్షులు కుడితాడి రాజు ఆధ్వర్యంలో జరిగినటువంటి చత్రపతి శివాజి మహారాజ్ జయంతి వేడుకలను పార్టీలకతీతంగా జయంతి వేడుక నిర్వహించారు అనంతరం చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించినారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ దేశంలోని రైతులు స్త్రీలు ఉన్నత వర్గాలు నిమ్మ వర్గాలకు భాగస్వామ్యం చేసి ఆదర్శ బహుజన రాజ్యం స్థాపించిన యోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని అన్నారు చిన్నతనంలోనే యుద్ధం చేసి కోటలను గెలుస్తూ మొఘాల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి చరమ గీతం పాడి భారతదేశంలో మరాఠా సామ్రాజ్యం స్థాపించి స్త్రీని గౌరవించి హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆరె సంఘం మండల అధ్యక్షుడు కుడితాడి రాజు, రాజేశ్వరరావు, తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్, కృష్ణ, గోలి రాజేశ్వర్ రావు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ (బక్కి), రవీందర్ రెడ్డి, రాజేందర్, డాక్టర్ బొల్లిపోగు రమేష్ బాబు , పాక రమేష్ హింగే శ్రీకాంత్, సురేందర్, సతీష్,సుధాకర్ పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి నీది కాదు

**ఒక మహిళ నాయకురాలు మాజీ జెడ్పీ చైర్ పర్సన్ ను ఏకవచనంతో మాట్లాడడం సిగ్గుచేటు**
**టేకుమట్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్**



**టేకుమట్ల ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
టేకుమట్లమండల కేంద్రంలోమంగళవారం రోజు కోటగిరి సతీష్ మాట్లాడిన మాటలు కండిస్తున్నాం. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవిగౌడ్,గతంలో ఎమ్మెల్యే ఎలక్షన్లముందు గండ్ర వెంకటరమణారెడ్డితో పార్టీ మారుతానంటూ బేరా సారాలు చేసిన విషయంమర్చిపోయావా సతీష్ నీలాంటి చీడపురుగును మా పార్టీలోకి వస్తే పార్టీ నాశనం అవుతుంది అని భావించి నిన్ను రానీయకుండా వద్దుఅన్నది మర్చిపోయావాబిఆర్ఎస్ ప్రభుత్వంలో చట్టబద్ధమైన ఇసుక క్వారీలు పెట్టి ఆ డబ్బులను ప్రజలఅవసరాలకు ఖర్చుపెట్టింది. కానీ మీ నాయకుల అండదండ లతో అక్రమఇసుక రవాణాచేసి నువ్వు నీ జేబులు నింపుకుంటు న్నావు.బండి కూడ లేని నీకు ఇన్నోవా కారు ఎక్కడిదో ప్రజలు గమనిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టలేని చేతగాని చెత్త పార్టీ కాంగ్రెస్ పార్టీస్థానికస ంస్థల ఎన్నికల్లో ప్రజలు మిమ్మల్ని చిత్తు చిత్తు గాఒడిస్తారు. ఇల్లులేని అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామన్నారు. భూమిలేని వారికి భూమిఇచ్చి ఇల్లు కట్టిస్తాఅన్నారు. ఇప్పుడు ప్రజలు పెట్టుకున్న దరఖాస్తు ఫారాల లిస్టు చదివి, గ్రామసభలు పెట్టి ప్రజలను మరి మోసం చేశారు. మండలంలో ఎం తమందికిఇందిరమ్మ ఇల్లువచ్చాయి,ఎంత మంది పేద ప్రజలు ఇల్లుకట్టుకుంటున్నారు రోజు రోజుకు చలివాగు,మానేరు నుండి దాదాపుగా 100 ట్రాక్టర్లతో ఇసుక ఓవర్ లోడ్ తో పక్కజిల్లా సరిహద్దులు దాటి పోతున్నది. ఇసుక పేద ప్రజలకు అవసరం ఉందా లేక పదిసంవత్సరాల తర్వాత అధికారం వచ్చిందని దొంగచాటున అక్రమ సంపాదన దాహంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడికి, భూపాలపల్లి ఎమ్మెల్యే కు అవసరం ఉందా తెలియట్లేదని మేము ఆరోపిస్తున్నాం. ఎలక్షన్ల ముందు నీ పరిస్థితి ఎట్లా ఉండే ఇప్పుడు నువ్వు ఎట్లా ఉంటున్నావు,అక్రమ ఇసుక దందా చేసుకుంటూ మండలంలో ఇసుక రవాణా చేస్తున్న వారి దగ్గర డబ్బులు వసూలు చేస్తూ,అక్రమంగా సంపాదించిన పైసలతో పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే ఖబర్దార్. మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, ఆకునూరు తిరుపతి,మాజీ ఎంపీటీ సీలు ఆది సునీతరఘు, పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, పోతనవెన ఐలయ్య, మాజీ ఎంపీపీ బందెల నరేష్ ,మాజీ సర్పంచులు ఉద్దమారి మహేష్ యాదవ్, పొన్నం చంద్రయ్య, నేరెళ్ల రామ కృష్ణ, నిమ్మల స్వామి, గువ్వాడి లక్ష్మణ్,ఎండి అఫ్జల్, వర్ధాచారి,ఎండి అక్రమ్,రెడ్డి రాజుల రాజు,గోల్లెపెల్లి రఘుపతి గౌడ్,బోనాల సతీష్,నరేష్, పాల్గొన్నారు.

# కోటగుళ్లలో శివరాత్రి ఉత్సవాల పోస్టర్ లు ఆవిష్కరించిన

**గణపురం ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
కోటగుళ్ళకు పర్యాటక పథం లో ప్రత్యేక స్థానం కల్పిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే గండ్ర కోటగుళ్ళ ను సందర్శించి మొదట స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో శివరాత్రి పర్వదిన సందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే శివకాల్యాణ మహోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆవిష్కరణ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేసి ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలోని చారిత్రాత్మక దేవాలయాలను పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కోట గుళ్ళకు ఉజ్వల భవిష్యత్తు ఉందని జిల్లాలోనే ముఖ్యమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. రేపాక రాజేందర్, కట్కూరి శ్రీనివాస్ విడిదినేని అశోక్, మాజీ సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఓరుగంటి కృష్ణ గౌడ్ ఆరుముల్ల ఎల్ల స్వామి, సల్వాది సురేష్, దూడపాక పున్నమ్ కొడగుళ్ళ పరిరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆరో వార్షికోత్సవం

**నర్సంపేటఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
నర్సంపేట పట్టణం యందు ఈరోజు 19 ఫిబ్రవరి 2025 బుధవారం రోజున శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయ ప్రాంగణం యందు ఆలయ సేవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం నిర్మించి ఆరో వార్షికోత్సవ మహా వేడుక మహా అన్నదానం వైభవంగా జరిగింది. శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ఆరో వార్షికోత్సవ మహా వేడుకలు దేవాలయ దాత బోద్దుల దివాకర్ తండ్రి బొద్దుల శేషయ్య జ్ఞాపకార్ధకం నిర్మించిన ఆలయంలో అభయాంజనేయ స్వామి మూలవిరాట్టు, పంచలోహ విగ్రహానికి అర్చకులు బ్రహ్మశ్రీ వెన్నంపల్లి నిశాంత శర్మ అవధాని సతీష్ తివారి ఫ్రాన్స్ శివ అంకిత్ ల పూజా విధానంలో పాలు పెరుగు తేనె చక్కెర పంచామృతాలు పసుపు కుంకుమ చందనం లచే బొద్దుల దివాకర్ కుటుంబ సమేతంగా అభిషేకాలు చే యగా నూతన పట్టు వస్త్రం తమలపాకు,, ఆకు గజమాలతో అలంకరణ చేయగా మంగళహారలతో శ్రీరామ దూత స్వాగతం పలుకుతూ మధుర గానాలతో ఆలయం భక్తులు కరచాల ధ్వనులతో ఆంజనేయస్వామి భక్తి పరవశం చెందగా స్వామికి నైవేద్యం సమర్పించగా భక్తులకి మహా అన్నదానం నిర్వహించగా ఆలయ చైర్మన్ చేతుల మీదుగా ఆలయ దాత కుటుంబాన్ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు ఆలయ దాత బొద్దుల ఉదయమ్మ దివాకర్ త్రివేణి నాగరాజు సౌమ్యశ్రీ అద్విత్ శేషాద్రి ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా రజని సైఫా సురేష్ దొడ్డ రవీందర్ గుప్తా శ్రీరామ్ ఈశ్వరయ్య మాదాలపు చంద్రశేఖరం వదినేపల్లి వెంకటేశ్వర్లు శారద బాల్నే సర్వేశం ఇరుకు కోటేశ్వరరావు చకిలం కృష్ణమూర్తి తక్కెళ్ళపెల్లి చలపతిరావు యుగంధర్ రావు శ్రీనివాస్ రావు,పాలకుర్తి శ్రీనివాస్ శింగిరికొండ వేణుగోపాల్ పిన్న రామనాథం బండారుపల్లి చెంచారావు కళ్యాణి దొడ్డ వేణు మనోహర్ మల్యాల రాజు శ్రీలత ఆకుల ప్రభాకర్ కూచన రవీందర్ గాయకులు మండ వీరస్వామి సురేష్ ఆలయ గురుస్వాములు గుమస్తా దేశి రాము భక్తులు పాల్గొన్నారు.

# మాయావతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉదిత్ రాజ్‌ను కఠినంగా శిక్షించాలి

**- బిఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
బహుజన సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి మాయావతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉధిత్ రాజ్ ను కఠినంగా శిక్షించాలని బహుజన సమాజ్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ములుగులో కాడపాక రాజశేఖర్ వర్మ మాట్లాడుతూ.. ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉధిత్ రాజ్ గత రెండు రోజుల క్రితం విలేకరుల సమావేశంలో బహిరంగంగా అకారణంగా మాయావతి తల తీసెయ్యాలని మాట్లాడటం యావత్తు దేశంలోనీ 85శాతం ఉన్న బహుజనులను, మహిళలను అవమానించడమేనని అన్నారు. గతంలో బిజెపి నాయకుడు ఇలాగే మాయావతిని అవమాన పరిచేలా మాట్లాడారని ఆరోపించారు. 2018లో నాటి బిఎస్పీ జాతీయ ఉపాధ్యక్షుడు జైప్రకాశ్ సింగ్ రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తక్షణమే మాయావతి తనను బిఎస్పీ నుండి సస్పెండ్ చేసిందని తెలిపారు. కాంగ్రెస్ కు ఏ మాత్రం చిత్తశుద్ధి ఉంటే ఉధిత్ రాజ్ ను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తర ప్రదేశ్ లో వున్న బిజెపి ప్రభుత్వంకు మాయావతిపై, బహుజనుల పై ఏమాత్రం గౌరవం ఉంటే తక్షణమే ఉధిత్ రాజ్ ను అరెస్టుచేసి జైలుకు తరలించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్,బిజెపి ఒకే తానులోని ముక్కలని ఓట్లప్పుడు మాత్రమే డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బహుజనులపై ప్రేమ కురిపిస్తున్నట్లు నటిస్తారని, అనంతరం వారి నిజ స్వరూపం ఈవిధంగా చూపిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిజెపిలో ఉన్న బహుజన నాయకులు ఇకనైనా మేల్కొని ఆయా పార్టీల నుండి బయటకు వచ్చి బిఎస్పీ జెండా పట్టి ఆత్మ గౌరవంతో రాజకీయాలు చేయాలని పిలునిచ్చారు. ఈ సమావేశంలో బిఎస్పీ ములుగు జిల్లా ఇంచార్జి పసులాది ముకేష్, మండల నాయకులు రమేష్, లడ్డు,సాగర్,మహేందర్ పాల్గొన్నారు. 85

# మహిళలు, బాలికల సంక్షేమానికి కలిసి కట్టుగా కృషి చేయాలి..

**ఆత్మకూరు, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
మహిళలు, బాలికల సంక్షేమానికి కలిసి కట్టుగా కృషి చేయాలని పంచాయతీరాజ్ జిల్లా ట్రైనింగ్ కో ఆర్డినేటర్, ఆదర్శ గ్రామ పంచాయతీ గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి అన్నారు. శుక్రవారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మండలం పెద్దాపూర్ లో గ్రామ స్థాయి కమ్యూనిటీ ఆధారిత సంఘాల నాయకులకు ఏర్పాటు చేసిన లింగాధారిత హింస నివారణ, సహకరించే వ్యవస్థలు, రక్షణ చట్టాల పై శిక్షణ కార్యక్రమానికి సమన్వయకర్త గా పాల్గొని మాట్లాడారు. నిత్యం మహిళలు కుటుంబం లోని అందరి శ్రేయస్సు కోసం ఆలోచిస్తారని, భాద్యతలు, పనులతో కష్టపడతారని గుర్తు చేసారు. మరి అలాంటి మహిళలు తమ నైపుణ్యాలు, విద్య మీద దృష్టిపెట్టాలని సూచించారు. తప్పనిసరిగా వ్యక్తిగతం,సామాజిక, ఆర్థిక, అభివృద్ధి సాధించాలని అన్నారు. గ్రామాలలో మహిళలు సమస్య లను కూడా ఎదుర్కొనే విధంగా ఉండాలని, మీరు కమిటీ ల ద్వారా వారికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు. సమస్య లలో ఉన్న మహిళలకు అండగా చట్టాలు, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థ లు ఉన్నాయని వాటిని ఉపయోగించు కోవాలని అన్నారు. మహిళ లపై హింస సమాజంలో, కుటుంబంలో, పనిచేసే చోట జరుగుతున్నప్పటికీ మహిళలు మౌనం గా భరిస్తున్నారని అన్నారు. సమస్య లలో, హింసకు గురైన మహిళలకు మనం ఉన్నామనే ధైర్యం ఇవ్వాలని అన్నారు. సమాజం లో మహిళపై హింసను సహించకుండా ఎదిరించినప్పుడే హింస ను నివారించవచ్చు అని అన్నారు. మహిళలకు సహకరించే వ్యవస్థలపై అవగాహన ఉన్నప్పుడే పరిష్కారం సాధ్యం అని అన్నారు. సర్వోదయ ట్రైనింగ్ కో ఆర్డినేటర్ ఇందిర మాట్లాడుతూ.. న్యాయ పరంగా చట్టాలు, అత్యవసర పరిస్థితులలో రక్షణ, ఆశ్రయం కల్పించే వ్యవస్థ లు ఉన్నాయని వీటి ఆధారం తో మహిళలు మంచి భవిష్యత్ ఏర్పర్చు కోవాలని అన్నారు. సర్వోదయ సంస్థ స్త్రీ శిశు అభివృద్ధి సంస్థ సహకారం తో హనుమకొండ జిల్లాలో సఖి కేంద్రం ను నిర్వహిస్తు భాధిత మహిళలకు అండగా నిలుస్తోంది అని, గ్రామస్తాయి లో ప్రజలకు లింగాధారిత హింస పై అవగాహనా కల్పించి, సహకార వ్యవస్థ లను తెలియజేసి హింసా రహిత సమాజ ఏర్పాటు కు కృషి చేస్తున్నామని అన్నారు. సఖి వన్ స్టాప్ సెంటర్ కేస్ వర్కర్ భారతి మాట్లాడుతూ.. సమస్య లలో ఉన్న మహిళలకు అత్యవసర సహాయం అందించి మహిళా చట్టాలు, ఉచిత న్యాయ సహాయం అందిస్తుందని వివరించారు. భరోసా కౌన్సిలర్ సుమలత మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న మహిళలకు, బాలికలకు వారి హక్కుల రక్షణకు, న్యాయ సహాయానికి భరోసా సెంటర్ నుండి అన్ని సేవలు, ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని అన్నారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు రవీందర్, ప్రశాంత్, కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

## శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను బుధవారం రోజున నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పులి రజినీకాంత్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని నిర్వహించుకోవడం ఎంతో గర్వకారణమని అన్నారు. భారతదేశపు గొప్ప యోధులలో ఛత్రపతి ఒక్కరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ, డివిజన్ అధ్యక్షులు కనకరాజు, కోటేశ్వర్ రావు, నాయకులు బుద్దె వెంకన్న, రామ్మూర్తి, రఘు, శ్రీనివాస్, అజయ్, రాజు, స్నేహిత్, అభి పాల్గొన్నారు.

## ఉత్సాహంగా కొనసాగిన అడ్వెంచర్ యాక్టివిటీస్.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
ఈనెల 18 నుండి 21వ తేదీ వరకు ఫోర్ట్ వరంగల్ లోని ఏకశిలా పార్కులో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలకు చెందిన విద్యార్థినులకు అందిస్తున్న సాహస కార్యకలాపాలు( అడ్వెంచర్ యాక్టివిటీస్) రెండో రోజు బుధవారం ఉత్సాహంగా కొనసాగాయి. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లాలోని 9 కేజీబీవీ పాఠశాలలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థినులకు అడ్వెంచర్ యాక్టివిటీస్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన సాహస కార్యకలాపాలలో శాయంపేట, ఆత్మకూరు కేజీబీవీలకు చెందిన విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వెంచర్ యాక్టివిటీస్ ట్రైనర్ అన్విత, జిసిడివో సునీత, ఇతర అధికారులు పాల్గొన్నారు. 90

## శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు..



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను బుధవారం రోజున నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పులి రజినీకాంత్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని నిర్వహించుకోవడం ఎంతో గర్వకారణమని అన్నారు. భారతదేశపు గొప్ప యోధులలో ఛత్రపతి ఒక్కరని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బొంగు అశోక్ యాదవ్, మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ, డివిజన్ అధ్యక్షులు కనకరాజు, కోటేశ్వర్ రావు, నాయకులు బుద్దె వెంకన్న, రామ్మూర్తి, రఘు, శ్రీనివాస్, అజయ్, రాజు, స్నేహిత్, అభి పాల్గొన్నారు.

# ప్రజలు ఆధ్యాత్మిక చింతన కలిగివుండాలి

**- పివీ మనోహర్రావు**

**శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబ్ అవుతున్న వంగర కైలాస కళ్యాణి క్షేత్రం**

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
ప్రజలు ఆధ్యాత్మిక చింతన కలిగివుండాలనీ పివి మనోహర్రావ్ అన్నారు. దైనందిన జీవితంలో ఎన్నో వ్యాపకాలతో సతమతవున్న ప్రజలకు ఉపశమనాన్ని కలిగించే అంశం ఆధ్యాత్మిక చింతన అని మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు సోదరుడు వంగర గ్రామ కైలాస కల్యాణి క్షేత్రం శాశ్వత చేర్మన్ పి.వి.మనోహర్ రావు అభిప్రాయపడ్డారు. వంగర కైలాస కళ్యాణి క్షేత్రంలో మంగళవారంనాడు రాత్రి గ్రామ పెద్దలు పాల్గొన్న సమావేశంలో ఆలయ పరిస్థితుల పై చర్చించారు. ప్రతిరోజూ ఉదయం సాయంత్రం స్థానిక దేవాలయాల సందర్శన వల్ల ఆధ్యాత్మిక చింతన కలుగుతుందన్నారు. గత ముప్పై సంవత్సరాల కాలంగా అహర్నిశలు ఆలయ అభివృద్ధికి శ్రమించడమే కాక ఆర్థిక వనరులను కూడా వెచ్చించిన సంగతి గుర్తుచేశారు.

వయో భారం వలన ప్రతిసారీ వంగర గ్రామానికి వచ్చే అవకాశం లేనందున ఆలయ నిర్వహణ భాద్యతలు గ్రామస్థులు చేపట్టాలని కోరారు.

అన్ని కులాలకు చెందిన పెద్దలతో రాజకీయాలకు అతీతంగా దేవాలయ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసుకొని దేవాలయ ప్రాశస్త్యం నలుదిశలా వ్యాప్తి చేయాలని మనోహర్ రావు కోరారు. శివరాత్రి ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని గ్రామస్థులను కోరారు. గత యేడాదిన్నరగా సుమారు మూడున్నర లక్షల స్వంత వనరులను దేవాలయ అభివృద్ధికి ఖర్చు చేసినట్టు తెలిపారు. ఇందులో ప్రధానమైనవి టేకు డోర్లు,నీటి వసతి వాటర్ టాంకు, పైపులైన్ ,చెట్ల కొరకు డ్రిప్, దేవాలయం చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కల తొలగింపు లాంటివి ముఖ్యమైనవని తెలిపారు. అంతకు ముందు సమావేశం ఉద్దేశాన్ని పి.వి.మదన్ మోహన్ వివరిస్తూ తొంభై సంవత్సరాల వయసులో కూడా గ్రామాభివృద్ధితో దేవాలయ



అభివృద్ధి కాంక్షిస్తూ వారం రోజులుగా వంగరలో వుండి అభివృద్ధి కార్యక్రమాలు నాన్న .పి.వి.మనోహ ర్ రావు పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

వీరికి చేదోడుగా పి.వి.కిరణ్ కుటుంబానికి దూరంగా వంగరకు రావడం జరిగింది...అభివృద్ధి నిరంతరమని గ్రామస్థుల సహకారంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి ఆలయ అభివృద్ధి మరింత క్రుషి చేయాలని కోరారు. మనం ఎంత సంపాదించిన దైవ చింతన కొరకు కొంత ఖర్చు చేస్తే మానసికంగా శాంతి లభిస్తుందని అన్నారు. కాబట్టి దేవాలయ అభివృద్ధికి ఆర్థిక చేయూత కోరారు. ఈ సందర్భంగా గ్రామస్థులు దేవాలయ అభివృద్ధికి నిరంతర క్రుషి చేస్తామని గ్రామస్థులు మనోహర్ రావు కి హామియిచ్చారు. ఈ సమావేశంలో ఆర్.వెంకటరెడ్డి,రమేశ్,ప్రభాకర్,వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి, తిరుపతి రెడ్డి,చెప్యాలా రాంచంద్రారెడ్డి, మారెం సతీష్, బుచ్చిరెడి ,మల్లారెడ్డిమొండయ్య,చంద్రారెడ్డి,లక్ష్మీనారా యణ, ప్రభుతులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ చారిటబుల్ ట్రస్ట్ పెంచికలపేట ఆధ్వర్యంలో జయంతి వేడుకలు మరియు రక్తదాన శిబిరం

**ఆత్మకూరు, ఫిబ్రవరి 19 (ప్రజా జ్యోతి):**
చత్రపతి శివాజీ చారిటబుల్ ట్రస్ట్ పెంచికలపేట ఆధ్వర్యంలో జయంతి వేడుకలు మరియు రక్తదాన శిబిరం నిర్వహించారు. బుధవారం ఆత్మకూరు మండలం పెంచికలపేట గ్రామంలో చత్రపతి శివాజీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి ఉత్సవాలు నిర్వహించి హిందూ బంధువులందరికీ జయంతి శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు అన్న కృష్ణ ఆధ్వర్యంలో సురక్ష వాలంటరీ బ్లడ్ బ్యాంక్ లో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ట్రస్ట్ సభ్యులు 30 యూనిట్ల రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి, సముద్రాల రవి, కుండె కృష్ణంరాజు, బలవంతుల రాజు, అల్లి మహేందర్, వేల్పుగొండ రవి, కందకట్ల రమేష్, మంగ రాజు, బొల్లికొండ వెంకటేశ్వర్లు, కొలగాని సుధాకర్, కందకట్ల సదానందం, మంగ సందీప్, గోవిందు అఖిల్, మంగ మల్లికార్జున్, న్యాతి మహేష్, మంగ నితిన్ మరియు ట్రస్ట్




సభ్యులు, రక్త దాతలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అన్నారం షరీఫ్ దర్గా తలనీలాల అక్రమాలపై హైదరాబాద్ వక్ఫ్ బోర్డు సిఈఓ కు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు



**పర్వతగిరి, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండల లోని అన్నారం షరీఫ్ దర్గా తల వెంట్రుకలను రెండు సంవత్సరాల నుండి టెండర్ లేకుండా పొగుచేసి చాటుగా ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముకుని వక్ఫ్ బోర్డు కు 50లక్షలు నష్టం చేసినా వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసినట్లు అన్నార షరీఫ్ గ్రామానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ సర్పంచ్ జడల కృష్ణ, మాజీ ఎంపీటీసీ లునావత్ బిక్ష నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందులో వక్ఫ్ బోర్డుఇన్స్పెక్టర్, సుబ్బారావు, ఇదే గ్రామానికి చెందిన కళ్యాణకట్ట ( మంగలి )వ్యక్తి కి వాటాలు ఉన్నాయని, వీరిపై చర్యలు తీసుకొని తల వెంట్రుకలను రికవరీ చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ విషయంలో వక్ఫ్ బోర్డు సీఈఓ మహమ్మద్ అసదుల్లా సానుకూలంగా స్పందిస్తూ అన్నారం దర్గా తలనీలాల ను బోర్డు అనుమతి లేకుండా అమ్ముకున్న విషయం తెలంగాణ ప్రభుత్వం నుండి విచారణ చేయాల్సిందిగా మాకు ఆదేశాలు వచ్చాయిని, వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్, సూపరింటెండెంట్ లను సస్పెండ్ చేస్తాంమని, తల వెంట్రుకలు కొన్నవారి పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాంమని, తల వెంట్రుకలు రికవరీ చేసి బహిరంగ వేలంలలో అమ్ముతామని సీఈఓ చెప్పినట్లు జడల కృష్ణ, లూనావత్ బిక్ష నాయక్ తెలిపారు.

# హాస్టల్లను తనిఖీ నిర్వహించిన అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్



పాలకుర్తి ఫిబ్రవరి 19( ప్రజా జ్యోతి)
మండల కేంద్రంలోని బిసి, ఎస్సీ హాస్టల్ లను జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ బుధవారం తనిఖీ నిర్వహించారు. అనంతరం జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ లో ఉన్న విద్యార్థులకు పుష్టిక ఆహారం అందించాలని కార్యాచరణ చేపట్టిందని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని హాస్టల్ నిర్వాహకులకు తెలిపారు. విద్యార్థుల వసతులను, భోజన మెమో పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అడిషనల్ కలెక్టర్ తో స్థానిక ఎమ్మార్వో శ్రీనివాస్, ఆర్ ఐ రాకేష్పాల్గొన్నారు.